నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శనివారం నవంబర్ 09, 2024 www.navatelangana.com

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా ఏర్పుల యాదయ్య

నవతెలంగాణ-మర్రిగూడ



సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా ఏర్పుల యాదయ్య మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ 8వ మండల మహాసభలో ఆయనను రెండోసారి మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వ ండల కమిటీ సభ్యులుగా నీలకంఠం రాములు,కొట్టం యాదయ్య,చెల్లం ముత్యాలు,దామెర లక్ష్మి,గడగోటి వెంకన్న,మైల సత్తయ్య ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ కార్మిక,కర్షక,పేద,బడుగు,బలహీన వర్గాల సమస్యల పరిష్కారంలో సీపీఐ(ఎం) ముందుంటుందని, ఎర్రజెండలేని పోరాటాలు లేవన్నారు.

మిర్యాలగూడ వన్ టౌన్ కార్యదర్శిగా మల్లు గౌతమ్ రెడ్డి టూ టౌన్ కార్యదర్శిగా భవాండ్ల పాండు





నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణ సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శిగా డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి టూ టౌన్ కార్యదర్శిగా భావాండ్ల పాండు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన పట్టణ ఆ పార్టీ 13వ మహాసభలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వన్ టౌన్ కమిటీ సభ్యులుగా 15 మంది టూ టౌన్ కమిటీ సభ్యులుగా 15 మంది లను ఎన్నుకున్నారు. సభ్యుల సూచనల మేరకు వారిని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో ప్రధానంగా నెలకొన్న మౌలిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించాలని డిమాండ్ చేశారు.

21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభలను జయప్రదంచేయాలని ఆ పార్టీ జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం కనగల్ మండలకేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని,వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించాయన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారాయన్నారు. ఆర్థిక అసమానతలు పెరిగి నిరుద్యోగం అవినీతి ధరలు విలయతాండం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించిందని విమర్శించారు ప్రజాస్వామ్యం, రాష్ట్రాల హక్కులపై,రాజ్యాంగంపై దాడులు, జరుగుతున్నాయన్నారు. దేశభక్తి ముసుగులో దేశ సంపదను కొల్లగొడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో పాటు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి పోరాటాలు చేయాలన్నారు. పంటలకు మద్దతు ధర రాక చేసిన అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రెండు లక్షల రుణమాఫీ అర్హులైన వారందరికీ అమలు రైతు భరోసా, విడుదల రైతు బీమా చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు వ్యవసాయ కార్మికులకు 12000 , మహిళలకు 2500 చెల్లించాలని ,ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి, పార్టీ మండల కార్యదర్శి కందుల సైదులు, కానుగు లింగస్వామి, మండల కమిటీ సభ్యులు చీదేటి బ్రహ్మానంద రెడ్డి, ఎండి అక్రమ్, సుల్తానా, బోగారి బిక్షం, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఉపాధి కోసమే నాణ్యమైన చేప పిల్లలు

నవతెలంగాణ -పెద్దవూర

మత్స్య కార్మిక కుటుంబాల ఉపాధిని మెరుగుపర్చి, వారిని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు నాణ్యమైన చేప పిల్లల పెంపకంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించిందని జెడ్పీ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దవూర మండల కేంద్రం లో చెరువులో చేపపిల్లలను విడుదల చేసి మాట్లాడారు. మత్స్య అభివృద్ధి పథకం కింద వందశాతం సబ్సిడీపై చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లలను పవిడుదల చేశామన్నారు. చెరువులో మొత్తం 54,000 చేప పిల్లలు విడుదల చేయగా, అందులో బొచ్చ రకం 25000,రవ్వ రకం 25000,పల్సా జాతికి చెందిన 4000 చేప పిల్లలను చెరువులో వదిలామని వివరించారు. అనంతరం ముదిరాజ్ ల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో హాలియ మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్ సరోజ పావని,నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు కిలారీ మురళి కృష్ణ, మాజీసర్పంచ్ సుంకి రెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ వూరే వెంకన్న,ముదిరాజ్ ల సంఘం అధ్యక్షులు అటికం యాదగిరి,



ఉపాధ్యక్షులు ఈద సైదులు, కార్యదర్శి ఈద వెంకట్, డైరెక్టర్లు జోగు శంకరమ్మ, ఈద అంజయ్య, అటికం శేఖర్, గుండెబోయిన బాలాజీ, జోగు రామచంద్రం, కోట అంజి తదితరులు పాల్గొన్నారు..



విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి, పీఏపల్లి ,గుర్రంపోడు మండలాల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్న దేవాలయాల్లో విలువైన వస్తువులను, హుండీలను, రైతులు ట్రాక్టర్లు చోరీలకు గురికాకుండా వాటిని భద్రపరచుకోవాలని సీఐ. ధనుంజయ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయాల్లో అక్కడక్కడ చోరీలు జరుగుతున్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ఉన్నటువంటి ప్రతి గుడిలో విలువైనటువంటి వస్తువులను, హుండీలను ఆలయ కమిటీ నిర్వాహకులు, సభ్యులు భద్రపరుచుకోవాలని గుడి వద్ద రాత్రి సమయంలో ఇద్దరు లేదా ముగ్గురు వాచ్‌మెన్లు కర్రల సహాయంతో ఉండే విధంగా చూసుకోవాలని ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ట్రాక్టర్ ఉన్నప్రతి రైతు, నిర్వాహకుడు తమ ట్రాక్టర్లను ఇంటికి దగ్గరలో ప్రజలు తిరిగే చోట ఉండే విధంగా చూసుకోవాలని, ప్రతి ఒక్కరు రూ.2000 నుంచి 2500 రూపాయలు ఖర్చు పెడితే జీపీఎస్ విధానం అందుబాటులో ఉందని ట్రాక్టర్ ఉన్నటువంటి ప్రతి ఒకరు కూడా తమ ట్రాక్టర్కు జీపీఎస్ పరికరాన్ని అమర్చుకోవాలని పేర్కొన్నారు.



విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్

నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ఉట్నూరులో నిర్వహించిన ఐదవ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో కబడ్డీఅండర్ 17 విభాగంలో ద్వితీయ అవార్డును గెలుచుకున్న రామావత్ సిద్ధుకు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ అవార్డు అందుకున్నాడు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ తరపున పెద్దవూరఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ బాలాజీ నాయక్, వార్డెన్ కొల్లు బాలకృష్ణ రమావత్ సిద్ధును ఆశ్రమ పాఠశాల తరపున శుక్రవారం అభినందించారు. ఈ కార్యక్రమం లో పిడి రామయ్య, ఉపాధ్యాయులు రాంరెడ్డి, షబ్బీర్, కృష్ణ,సురేందర్, సైదులు,షాహిన్ బేగం, సంధ్య శాంతి, తదితరులు పాల్గొన్నారు.

మోడీ ఆర్థిక విధానాలతో..

ప్రభుత్వ రంగ సంస్థలు మూత

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- నకిరేకల్



ప్రధాని మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడుతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ పట్టణ 11వ మహాసభ చెన్నబోయిన నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేదలపై భారాలు మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. మోడీ ప్రభుత్వంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 మాసాలవుతున్న హామీలను అమలు చేయడం లేదన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యకర్తగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, ఒంటెపాక వెంకటేశ్వర్లు, ప్రతినిధులు బహు రోజు ఇందిరా, ఒంటెపాక కృష్ణ, సిహెచ్ నాగమణి, గింజల లక్ష్మి, గురుజ స్వరూప, టి శ్రీనివాసరెడ్డి, పాల్వాయి నరసింహ, సరికొండ శివ, డి. సైదులు, ఆదిమల్ల ప్రవీణ్, పన్నాల శశికళ పాల్గొన్నారు.

షాట్‌పుట్ పోటీల్లో శిష్య పాఠశాల విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ -మిర్యాలగూడ



నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి షాట్‌పుట్ పోటీల్లో పట్టణంలోని శిష్య పాఠశాల విద్యార్థిని ప్రతిభ చాటింది. పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎస్. సిరిమానిత జిల్లా స్థాయిలో మొదటి స్థానం దక్కించుకుంది. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఆ పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదివి విద్యార్థులకు క్రమశిక్షణ, చదువుతోపాటు క్రీడల్లో కూడా శిక్షణ అందించి ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని ఆయనతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

దొడ్డు ధాన్యానికి బోనస్ వర్తింపజేయాలి

నవతెలంగాణ- నకిరేకల్

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రకటించిన క్వింటా ధాన్యానికి రూ. 500 బోనస్ కేవలం సన్నాలకు మాత్రమే కాకుండా దొడ్డు ధాన్యానికి కూడా వర్తింపజేయాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఒగోడు, వల్లభాపురం, టేకులగూడెం, నోముల, చందంపల్లి, నెల్లిబండ గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను గందరగోళపరచకుండా ప్రజా పంపిణీ వ్యవస్థకు సన్నధాన్యం ఎంత అవసరమో శాస్త్రీయంగా గణించి రైతాంగాన్ని ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా దొడ్డు ధాన్యాన్ని పండించే రైతులను నిర్లక్ష్యం చేయరాదని పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు గ్యార సాలయ్య, మాదల లక్ష్మీనారాయణ గౌడ్, కోనేటి ఈదయ్య, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, మామిడి బిక్షం, గ్యార నాగరాజు పాల్గొన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ చేస్తుండగా హెల్పర్ మృతి

నవతెలంగాణ -వేములపల్లి

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు చేస్తుండగా హెల్పర్ మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని బుగ్గ బాయ్ గూడెం గ్రామానికి చెందిన అమ్మి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ భూమిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక సమస్య ఏర్పడింది. అదే గ్రామానికి చెందిన ప్రైవేట్ గ్రామీణ హెల్పర్ మోదుగు వెంకట్ రెడ్డి (45) మరమ్మతు చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమీపంలోని అదే లైన్ పై మరొక రైతు అక్రమ కనెక్షన్ ద్వారా విద్యుత్ సరఫరా చేయడం వల్ల రివర్స్ కరెంటు సప్లై కావడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. మృతునికి ఇద్దరు కూతుర్లు, భార్య ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబం కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రమాదం పై అనుమానం ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

- పొలిట్ బ్యూరో సభ్యులు నరసింహులు

నవతెలంగాణ -మిర్యాలగూడ



త్వరలోనే టీడీపీకి పూర్వ వైభవం వస్తుందని ఆ పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం మిర్యాలగూడకు వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలుగు జాతి ఐక్యత కోసం ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. స్థానిక సంస్థల పాలన ఎన్టీఆర్ హయాంలోనే వచ్చిందని చెప్పారు. దాని ఫలితంగా ఎంతో మంది సర్పంచులు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు అయ్యారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం టీడీపీ కట్టుబడి ఉందన్నారు. పార్టీలో సభ్యత్వం తీసుకునేందుకు ప్రజల స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని చెప్పారు. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు ఇన్సూరెన్స్ సౌకర్యం పంపిస్తున్నట్లు తెలిపారు. అనుకోని సందర్భంలో ప్రమాదం సంభవించి మరణించినట్లయితే అతని కుటుంబానికి 5లక్షల ఆర్థిక సాయం ఇన్సూరెన్స్ ద్వారా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు మాన్య నాయక్ మైనారిటీ నాయకులు నసీరోద్దీన్ బాబా, నూక పంగు కాశయ్య, అనంతరాములు, గోపాలకృష్ణ,చవల వెంకటేశ్వర్లు, చిలకల వెంకన్న, వరలక్ష్మి, దసరాజ జయరాజు, గర్దాస్ ప్రభాకర్, ఇండ్ల గణేష్, బొంగరాల మట్టయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి

వాహనదారులు మద్యం సేవచి వాహనాలు నడిపితే చట్టపరంగా అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి అన్నారు. శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా కొండమల్లేపల్లి స్థానిక హైదరాబాద్ రోడ్ రహదారి పైన వచ్చి పోయే వాహనాలను ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు ఈ సందర్భంగా మద్యం సేవించి నడుపుతున్నటువంటి 9 మంది పైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపేటటువంటి వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, బండి కాగితాలు కలిగి ఉండాలని, అతివేగంగా వాహనాలను నడప రాదని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని అన్నారు పోలీసులు సూచించినటువంటి నియమ నిబంధనలు పాటించి నటువంటి వాహనదారులపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

టీడీపీ నల్లగొండ పార్లమెంట్ అడ్‌హక్ కమిటీ సభ్యునిగా రసూల్

నవతెలంగాణ -మాడుగులపల్లి



టీడీపీ సభ్యత్వ నమోదు కోసం గాను నల్లగొండ పార్లమెంట్ అడ్‌హక్ కమిటీ సభ్యునిగా మండల పరిధిలోని తోపుచర్ల గ్రామానికి చెందిన మాడుగులపల్లి మాజీ మండల అధ్యక్షులు షేక్ రసూల్‌ని నియమించారు.ఈ సందర్భంగా షేక్ రసూల్ మాట్లాడుతూ తనని నియమించినందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు రాష్ట్ర నాయకులు నెల్లూరి దుర్గాప్రసాద్ పిఏసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్,ఎండి జనిమియా,కట్టా అనంత రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తనకి ఇచ్చిన బాధ్యతని సరిగా నిర్వర్తించి నియోజకవర్గంలోనీ మండలంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేపించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

చేతివృత్తిదారుల నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ - చండూరు

ఈనెల 10న మునుగోడు లోని అమరవీరుల భవనంలో నిర్వహించే చేతి వృత్తిదారుల నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలని మునుగోడు నియోజకవర్గ వృత్తి సంఘాల నాయకులు జెర్రిపోతుల ధనంజయ, వరికుప్పల ముత్యాలు, సాగర్ల మల్లేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన చేతివృత్తుల సమస్యలు మాత్రం పరిష్కరించడంలోపాలక ప్రభుత్వాలువిఫలమయ్యాని పేర్కొన్నారు. ఈ సదస్సు కు వడ్డెర, గొర్రెలు, మేకలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు,రజక, మత్స, కంసాలి, మేదరి, వడ్డెర, పూసల, గంగిరెద్దుల, కాటికాపర్లు, దూదేకులుమొదలగుచేతి వృత్తిదారులందరూ హాజరుకావాలని కోరారు.ఈ సదస్సుకు వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులుబండ శ్రీశైలం,గంజి మురళి, జిల్లా నాయకులు కొండ వెంకన్న లు హాజరుకానున్నట్లు తెలిపారు.

ఆర్ఐగా మహ్మద్ అబ్దుల్ రఫీ

నవతెలంగాణ- శాలిగౌరారం

మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా మహ్మద్ అబ్దుల్ రఫీ గురువారం బాధ్యతలు సీకరించారు. నల్లగొండలో భూసేకరణ అధికారి కార్యాలయంలో యూనిట్ 2 లో ఆర్ఐగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన చిట్లబట్ల రాజు నల్లగొండకు బదిలీపై వెళ్లారు.

నిర్బంధాలతో ప్రభుత్వాన్ని నడపలేరు

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

నిర్బంధాలతో ప్రభుత్వాన్ని నడపలేరని మునుగోడు మాజీ



ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర నేపథ్యంలోని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.ఈ సందర్భంగా మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఆయన నివాసానికి చేరుకుని సంఘీభావం తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడారు.మూసి ప్రక్షాళన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి భారీ స్కామ్ కు తెరలేపాడని ఆరోపించారు.అరెస్టులు,నిర్బంధాలు మాకు కొత్త కాదని తెలంగాణ ఉద్యమంలో ఇలాంటివి ఎన్నో చూసామని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలకు పాల్పడిన నాయకులు,కార్యకర్తలు ధైర్యంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాన్ని ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ఆయనను కలిసిన వారిలో మండల మాజీ రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ,ఎఫ్ఎసిఎస్ శివన్నగూడ చైర్మన్ బాలం నరసింహ,మాకం చంద్రశేఖర్,అంగోత్ హరిప్రసాద్,తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్టులు చేయడం సరికాదు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ :

సీఎం మూసి పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదన్నారు.ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందన్నాను. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన కారణం అన్నారు. పాదయాత్ర కాదని పాప పరిహారయాత్ర చేసినా కాంగ్రెస్ పార్టీ పాపం పోదన్నారు. హైదరాబాదులో పేదల ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర చేస్తారా అని ప్రశ్నించారు. పాదయాత్రకు ప్రజల మద్దతే ఉంటే నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకు సీఎం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో పోలీసులు సామాన్యుల స్వేచ్ఛను



నకిరేకల్

అరిస్తున్నారని తెలిపారు.అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నకిరేకల్ : వలిగొండ మండలం సంగం మూసి పరివాహక ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో శుక్రవారం నకిరేకల్‌లో బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో మునిసిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు గుర్రం గణేష్, రాచకొండ వెంకన్న గౌడ్, ఎల్లపు రేడ్డి సైదిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నడికుడి ఉమారాణి వెంకటేశ్వర్లు, నాయకులు పెండం సదానందం, రావిరాల మల్లయ్య సతీష్ సిహెచ్ శంకర్ తదితరులున్నారు.

హ్యాండ్ బాల్ జట్టు క్యాప్టన్లుగా మంగళపల్లి విద్యార్థులు

నవ తెలంగాణ- నకిరేకల్

ఈనెల 5 న జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 19 బాల బాలికల హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపికలో మండలంలోని మంగళపల్లి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి నల్లగొండ జిల్లా బాలబాలికల హ్యాండ్ బాల్ జట్టు క్యాప్టెన్లుగా, సభ్యులుగా ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ర వీరారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు చైతన్యకుమార్ తెలిపారు.అండర్ 19 బాలికల హ్యాండ్ బాల్ జిల్లా జట్టు కెప్టెన్ గా దోరేపల్లి వర్షిని, జట్టు సభ్యులుగా కొప్పుల శ్రీజ, పూల శృతి, అండర్ 19 బాలుర హ్యాండ్ బాల్ జిల్లా జట్టు కెప్టెన్ గా దోరేపల్లి బన్నీ, జట్టు సభ్యులుగా ఎడ్ల ధనేశ్వర్, శిరీషాల జానీ, కందికంటి పవన్ కుమార్ ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 8 నుండి 10 వరకు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ లో పాల్గొననున్నట్లు తెలిపారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్.కృష్ణయ్యను కలిసిన తిరుమలగిరి అశోక్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను శుక్రవారం హైద్రాబాద్ బీసీ భవన్‌లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తెలంగాణాలో బీసీల అభ్యున్నతికి కృషి చేస్తూ బడుగు, బలహీనవర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని అన్నారు. బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ఎదగడానికి అనునిత్యం కృషి చేస్తూ కులగణనను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి విజయం సాధించిన వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని అన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను నియమించాలన్నారు. కార్యక్రమంలో సర్నాల వెంకన్నయాదవ్, గుజ కృష్ణ, నీలం వెంకటేష్, శ్రీనివాస్, గొరిగె మల్లేష్‌యాదవ్, బోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | నవంబర్ 09, 2024 | www.navatelangana.com

కాలువలో యువకుని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-పెన్ పహాడ్

గురువారం ఇంటినుంచి వెళ్లిన యువకుడు శుక్రవారం కాలువలో మృతదేహంగా లభ్యమైన ఘటన మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కళ్లెం సుధాకర్(20) గురువారం మధ్యాహ్నం ఇంటి నుండి బయటకి వెళ్ళి తిరిగి ఇంటికి రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు అతనికోసం వెతుకుతుండగా ఆచూకీ లభించలేదు. అయితే శుక్రవారం ఉదయం సాగర్ ఎడమ కాలువ కట్టపై సుధాకర్ బైక్, సెల్, మరియు చెప్పులు కనిపించడంతో అనుమానంతో సుధాకర్ అన్న కళ్లెం నాగరాజు రిజర్వాయర్ వద్ద వెతకగా అక్కడ మృతదేహం దొరికింది. మృతుని అన్న కళ్లెం నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ యాదగిరి తెలిపారు. అయితే యువకుని మృతికి గల వివరాలు ఇంకా తెలియరాలేదు.

మేమూ మీ వెంటే..

- మున్సిపల్ చైర్మెన్ శాగంటి రాములు

నవతెలంగాణ-తిరుమలగిరి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో మూసీ ప్రక్షాళన, మూసీ పునర్జీవం కార్యక్రమానికి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్రలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుతో పాటు మేము మీ వెంటే అంటూ పాదయాత్రలో తిరుమలగిరి మున్సిపల్ చైర్మెన్ శాగంటి రాములు, వారితో పాటు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మరియు అభిషేక్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయాలి
- రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన సీపీఐ(ఎం) నడిగూడెం మండలం 8వ మహాసభకు సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కోరుట్ల శ్రీను, పసుపులేటి నాగమణి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాలలో ఐకెపి కేంద్రాలను ప్రారంభించారే తప్ప నేటికీ కొనుగోలు ప్రారంభం కాకపోవటం మూలంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 30 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని,గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు బెల్లంకొండ రామస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నడిగూడెం మండలంలో ఈ మూడు సంవత్సరాల కాలంలో సీపీఐ(ఎం) నిర్వహించిన ప్రజా పోరాటాలనివేదికను సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మలకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపెళ్లి సైదులు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జిల్లపెళ్లి నరసింహారావు,సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు ఏనుగుల వీరాంజనేయులు, షేక్ సైదా హుస్సేన్, షేక్ బాబు, కాసాని కిషోర్, బెల్లంకొండ హనుమయ్య, హనీఫ్, మల్లెల వెంకన్న, పసుపులేటి వెంకటేశ్వర్లు, వీరబోయిన సైదులు, షేక్ మస్తాన్, రామిరెడ్డి, తిరుపతయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టండి



- దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లి

నవ తెలంగాణ-సూర్యాపేట

దేశంలో బీజేపీ ప్రభుత్వం వన్ నెషన్ వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్తుందని, దేశ ప్రజల సమైక్యతకు భంగం కలిగిస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని చేస్తున్న మోడీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎంటీఎస్ భవన్‌లో జరిగిన కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశంలో దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి, కులం మతం భాషా ప్రాంతం అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం సామాజిక శక్తులు సమైక్యం కావాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్ బీజెపి అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులని ప్రశ్నించిన మేధావులైన దబోల్కర్ ఫన్సారే, కల్బుర్గి గౌరీ లంకేష్ ఇటీవల ప్రొఫెసర్ జి ఎన్ సాయి బాబా మరణాలను కూడా బీజేపీ ప్రభుత్వం హత్య గావించిందన్నారు. మతాన్ని దేవుని రాజకీయాలతో మిలితం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బిజెపి మతోన్మాద పార్టీపబ్బం గడుపుకుంటున్నాయని తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగ ఔన్నత్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు. ఎస్సి లకు చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ఉపాధి కల్పించాలన్నారు .ఎస్సి కార్పోరేషన్ ద్వారా ఉపాధి చూపాలన్నారు. దళిత అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, జిల్లా ఆఫీసు బేరర్స్ బొడ్డుపల్లి వెంకటరమణ, నందిగామ సైదులు, దేవరకొండ యాదగిరి,టేకుల సుధాకర్, జిల్లా నాయకులు దుర్గారావు, రమణ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా ఐడిలు, టై బెల్ట్‌ల వితరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఎంపీయుపిఎస్ లక్కవరం పాఠశాలలో ఆశీర్వాద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా ఐడీకార్డులు, టై, బెల్ట్‌లను శుక్రవారం వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి భూక్యా సైదానాయక్ మాట్లాడుతూ ట్రస్టు ఫౌండర్ అయిన అరివేసుల లెనిన్ సేవలను కొనియాడుతూ దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, అందుకు గాను దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమ శిక్షణ, సమయపాలన పాటించడం విద్యార్థుకు ఉన్నత తీరాలకు చేర్చుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బట్టు ఉమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బిల్లా రామనాథం, ఉపాధ్యాయులు, నాగశ్రీ, సుధాకర్, అశోక్‌కుమార్, సుజాత, సైదులు, శ్రీనివాసరెడ్డి, గీత పాల్గొన్నారు.

ఓటర్ కార్డ్‌లో సవరణలకు దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-తుంగతుర్తి

జనవరి 1, 2025 నాటికి 18 ఏండ్లు నిండే వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ దయానంద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ కార్డులోని సవరణ అభ్యంతరాలపై దరఖాస్తులు చేసుకోవాలని ముగ్గుల పోటీలు నిర్వహించి అవగాహన కల్పించారు. డిసెంబర్ 24లోగా దరఖాస్తులను పరిశీలిస్తారని తెలిపారు. తుది ఓటరు జాబితాను 2025 జనవరి 6న విడుదలవుతుందన్నారు. సవరణలో భాగంగా ఓటరు గుర్తింపు కార్డులో చిరునామా, తప్పుల సవరణకూ ఇందులో అవకాశం ఉంటుందని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డిప్యూటీ తహసిల్దార్ కంట్లమయ్యగౌడ్ రెవెన్యూఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సీసీ గడ్డంగిరి పాల్గొన్నారు.

ముక్కురుపీఠం ఆధ్వర్యంలో పాదయాత్ర

నవతెలంగాణ-మఠంపల్లి

ముక్కురుపేట వ్యవస్థాపకులు ఎమ్మెస్ శ్రీనివాసన్ ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ నుండి మట్టపల్లి వరకు సంకల్ప పాదయాత్ర కొనసాగింది. ముక్కురు శ్రీ లక్ష్మీనరసింహ చారియార్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ముక్కురు పీఠం వారు 25 సంవత్సరాలుగా ఈ సంకల్పయాత్ర కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, చెన్నూరు విజయ్ కుమార్, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, నాగళ్ళ శంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోషె కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మద్దిరాల

సీపీఐ(ఎం) రెడ్డిగూడెం గ్రామ కార్యదర్శి పెరుమాళ్ళ పూర్ణచందర్(మోషె) తండ్రి పెరుమాళ్ళ సాల మోహన్/భిక్షం(104) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సమాచారం మేరకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, మండల కార్యదర్శి పోలోజు సైదులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కమిటీ సభ్యులు దీకొండ ఉపేందర్ గోరంట్ల పార్టీ గ్రామ కార్యదర్శి కన్నె వీరయ్య తదితరులు ఉన్నారు.

మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం

- ఆదర్శంగా నిలుస్తున్న ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-సూర్యాపేట




పట్టణంలో ట్రాక్టర్ మెకానిక్‌గా పనిచేస్తూ చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదానికి గురై వీరన్న మృతి చెందడం బాధాకరమని పట్టణ ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక ఆదిత్య ట్రాక్టర్ గ్యారేజ్ వద్ద వీరన్న కుటుంబానికి ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు రూ.50వేలు ఆర్థిక సాయం అందజేసి మాట్లాడారు. అసోసియేషన్లో ఈ మధ్యలో ఆకస్మికంగా మృతి చెందిన మెకానిక్‌ల కుటుంబాలకు ఏదో రకంగా ఎంతో కొంత ఆర్థిక సాయం చేస్తూనే ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అక్బర్, ప్రధాన కార్యదర్శి పల్స మహేష్, కోశాధికారి అనిల్ కుమార్, గౌరవ సలహాదారులు యూసుఫ్, రాయపాటి శ్రీను, కుంచారపు నాగిరెడ్డి, బంధనాదం రాజు, సహాయ కార్యదర్శి గోంద్ర మల్లేష్, రాచకొండ ఉపేందర్, గ్రామ మాజీ సర్పంచ్ ధరావత్ రాజు మృతుని కుటుంబ సభ్యులు జాటోత్ శ్రీను, కవిత, చింటూ పాల్గొన్నారు.

సర్వేలో.. ఆదాయం, ఆస్తుల వివరాలేందుకు ?

- ఇంటింటి సర్వేపై అనుమానాలు
- ప్రజల్లో సంక్షేమ పథకాలు తొలగిస్తారనే బెంగ !
- కులగణనకు విరుద్ధంగా ప్రశ్నావళి ఉందనే విమర్శలు

నవతెలంగాణ-మునగాల



కుల గణన సర్వేలో ఆస్తులు ఆ దాయ వివరాలేందుకు సేకరిస్తు న్నారనే అనుమానాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ఈ నెల 6 నుంచి 8వరకు ఇంటి నెంబరు యజమాని పేరు నమోదు చేసి డోర్లకు స్టిక్కర్లు అందించే ప్రక్రియ సాగింది.9వతేదీ నుంచి మండలంలో కులగణన సమగ్ర కుటుం బ సర్వే ప్రారంభం కానుంది.ఈ సర్వేలో ప్రభుత్వ సిబ్బంది ఇంటింటి వెళ్ళి కుటుంబ వివరాలను సేకరిస్తారు.75రకాల ప్రశ్నల పై వివరాలను నమోదు చేసే అవకా శం వుంది.వీటిలో ఆదాయం.ఆస్తులు.భూములు.వాహనాల వి వరాలు. ఆదార్ నెంబర్, ధరణి, రేషన్ కార్డు నెంబరు, ఇంకా పలు రకాల ప్రశ్నలు వేసి సమాచారం రాబడతారు. ఇలాంటి వివరాలను ప్రభుత్వానికి తెలియజేస్తే ఇప్పటి వరకు తమ వద్ద వున్న తెల్లరేష న్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డులు తొలగిస్తారేమోనని పలువురు అనుమాన పడుతున్నారు. ఇంకా భూములున్న రైతులు తమకు రైతు భరోసా అందకుండా పోతుందేమోనని ఆందోళన చెందుతున్నారు. మరికొంత మంది తమకు వృద్దాప్య పింఛన్ తీసివేస్తారని దిగులు చెందుతున్నారు. ఇలాంటి వ్యక్తిగత వివరాలేందుకు ఇవ్వాలని గ్రామాల్లో చర్చ జరుగుతోంది. కులగణనకు విరుద్ధంగా ప్రశ్నావళి వుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కులగణన చేస్తామని చెప్పి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మండలంలో 2011జనాభా లెక్కల ప్రకారం 22 గ్రామ పంచాయితీల పరధిలో 13,025 ఆవాసాలున్నాయి. సర్వే కోసం గ్రామాల్లో 96బ్లాక్‌లుగా చేశారు. 96 ఎన్యూమరేటర్లు 9 మందిని సూపర్ వైజర్లను ఏర్పాటు చేశారు. ఇది ఇలా వుండగా సర్వేపై వున్న అపోహలను తొలగించేందుకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. అయినా ఈ వివరాలన్ని ఇస్తే తమకు ప్రభుత్వం నుంచి లభిస్తున్న పథకాలు పోతాయేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

అమరవీరుల త్యాగం స్ఫూర్తిదాయకం

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్



నవతెలంగాణ-నూతనకల్

సమసమాజ స్థాపన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల పోరుబాట స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కామ్రేడ్ గునిగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో అమరవీరులను స్మరిస్తూ ఈనెల 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతి సభ లో పాల్గొని మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంత కర్తగా 30 సంవత్సరాలు భారత విప్లవోద్యమానికి ఎనలేని కృషి చేసి ఆయన జీవితంలో 17 సంవత్సరాలు రహస్య జీవితాన్ని గడిపారని కొనియాడారు,సి పి రెడ్డి రచనలు సులభమైనశైలిలో ఉండేవని క్రింది స్థాయి వారికి కూడా అర్థమయ్యే విధంగా ఉంటాయని వివరించారు. కామ్రేడ్ సి పి రెడ్డి జీవితం నేటి యువతరానికి ఆదర్శప్రాయమైన దని కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకొని సమకాలీన సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, , ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పెద్దింటి రంగారెడ్డి, సైదులు అల్లుబెల్లి వెంకట్ రెడ్డి,అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు, ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, పుల్లూరు సింహాద్రి, పిడమర్తి భరత్, దగ్గుల మల్లయ్య, మందడి భూపాల్ రెడ్డి,ముప్పణి సుదర్శన్ రెడ్డి,క్రాంతి,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

పాఠశాల నిర్మాణాన్ని మధ్యలోనే వదిలేసిన కాంట్రాక్టర్



- 8 ఏండ్లుగా అసంపూర్తిగా ఉన్న బిల్డింగ్
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పాఠశాల బిల్డింగ్ నిర్మాణం పూర్తి కాకుండానే కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేశాడు. నిర్మాణ పనులు ఆగిపోయి 8 ఏండ్లు గడుస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ స్కూల్‌కి 2014-15 ఆర్థిక సంవత్సరంలో ఆర్ఎంఎస్ఏ స్కీం రాష్ట్ర మాధ్యమిక శిక్ష అభియాన్ క్రింద స్కూల్ బిల్డింగ్ నిర్మాణం కోసం రూ.34 లక్షల 98 వేలు మంజూరు చేయడం జరిగింది. అలాగే టెండర్ ద్వారా కాంట్రాక్టర్‌కి అగ్రిమెంట్ చేయడం జరిగింది. అయితే స్కూల్ బిల్డింగ్ కాంట్రాక్టర్ బిల్డింగ్ మధ్యలోనే వదిలేసి వెళ్లడం జరిగింది. అప్పటికే రూ.10 లక్షల 17 వేల 115 రూపాయలు డ్రా చేసుకున్నారు. అప్పటినుండి బిల్డింగ్ నిర్మాణం ఆగిపోయింది. విద్యాశాఖ అధికారులు కూడా నిర్లక్ష్య వైఖరి వలన బిల్డింగ్ నిర్మాణం గురించి పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యమైన వ్యవహారం వలన బిల్డింగ్ కొరకు మంజూరైన డబ్బులు పక్కదారి పట్టించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, అలాగే 8 సంవత్సరాల నుండి బిల్డింగ్ అసంపూర్తిగా ఉన్న విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా వాయిల సింగారం విద్యార్థుల భవిష్యత్తు కొరకు నిర్మించిన స్కూల్ బిల్డింగును జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

పాల్వాయి రమేష్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-నేరేడుచర్ల



టీడీపీ పట్టణ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు దివంగత పాల్వాయి రమేష్ తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు మరవలేనివని టీడీపీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్‌తో కలిసి నిర్వహించిన రమేష్ సంతాప సభలో పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడారు. పాల్వాయి రమేష్ టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీలో పనిచేశారన్నారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన టిడిపి సభ్యత్వ కార్యక్రమానికి హాజరైన మరునాడే హఠాన్మరణం పొందడం జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. ఈ సంతాప సభకు టిడిపి అడహక్ కమిటీ సభ్యుడు పొనుగోటి జంగారావు అధ్యక్షత వహించగా మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి, టిడిపి రూరల్ మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, వడ్డెబోయిన నవీన్, నసీరుద్దీన్ బాబా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దూళిపాల ధనంజయ నాయుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలా వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు రామ్మోహన్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ బాబు, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, నాయకులు నగేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



నవతెలంగాణ-మోతె

ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సులు గ్యాస్ సబ్సిడీ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామన్నారు. రైతులకు త్వరలో రైతులకు రైతుబంధు త్వరలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటి అమలు చేస్తున్నమన్నారు ఈ నెల 20వ తారీకు నుండి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు ఈ సందర్భంగా నరసింహపురం తుమ్మ గూడెం ఉర్లుగొండ గ్రామాల చెరువులలో చేప పిల్లలను వదిలారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి మాజీ ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు మాజీ జెడ్పిటిసి బానోతు మాత్రు నాయక్ దేవాలయ ధర్మకర్త కొండ లక్ష్మయ్య గ్రామ అధ్యక్షుడు టి అశోక్ రెడ్డి ఉపేందర్ రెడ్డి మాజీ సర్పంచులు ఎల్లయ్య మామిడి అనిత వెంకటేశ్వర్లు ఇందిరా పురుషోత్తరావు మాజీ ఎంపీటీసీ వెంకన్న నాయకులు పాల్గొన్నారు.

న్యాయస్థానాలపై విశ్వాసం ఉంది



నవతెలంగాణ-హుజూర్ నగర్

ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవ్యవస్థ పట్ల ప్రజలు ప్రగాఢ విశ్వాసం కలిగి ఉన్నారని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా న్యాయస్థానంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 50 ప్రకారం న్యాయశాఖకు స్వయం ప్రతిపత్తి కల్పించారన్నారు. తద్వారా న్యాయశాఖ ఏ ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేయాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. ఆర్టికల్ 39 ప్రకారం నిరుపేద నిందితులకుఉచిత న్యాయ సహాయం అందించబడుతుందన్నారు. సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్ ను ఆశ్రయించి కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు ఏజీపీలు వీజీకే మూర్తి నట్టే సత్యనారాయణ న్యాయవాదులు కుక్కడపు బాలకృష్ణ ఎమ్మెస్ రాఘవరావు జుట్టుకుండా సత్యనారాయణ ఉదారియాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు వహించాలి: సీఐ

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు, డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి, తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ అన్నారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులపై, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ గుట్కా లాంటి నిషేధిత మత్తు మందులపై పటిష్ఠంగా పనిచేస్తున్నామని అన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దు అన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దని, మొబైల్ యాప్ లో వచ్చేటటువంటి బ్లూ లింకులను క్లిక్ చేయొద్దు అని తెలిపారు.అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని, అతివేగంతో ప్రయాణించవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అనంతరం పోలీస్ కళాబృందం వారిచే సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరుణశ్రీ హెడ్ కానిస్టేబుల్ గోపి నాయక్ కానిస్టేబుల్ సైదులు, రాంబాబు కళాబృందం ఇన్చార్జ్ ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ విలేకరి మృతి



నవతెలంగాణ-మునగాల

మండలం కేంద్రానికి చెందిన నమస్తే తెలంగాణ మండల విలేకరి చిల్లంచర్ల హరికిషన్(53) శుక్రవారం మృతిచెందారు. ఆయన గత ఐదు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మృతుని భౌతికకాయాన్ని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సందర్శించి నివాళులర్పించి మాట్లాడారు. భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట రెడ్డి, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు పుస్తెల సృజన, సిపిఐ(ఎం)మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మునగాల ఆకుపాముల, తాడువాయి సింగిల్ విండో చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, వల్లపురెడ్డి రామిరెడ్డి, తొగరు సీతారాములు, బీఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు అలుగు బెల్లి వెంకటరెడ్డి, సంగెపు నర్సింహారావు, అనంతుల కృష్ణ, సిహెచ్ సీతారాం, వల్లోజు శివ, కృష్ణమూర్తి, పసుపులేటి వెం కన్న, కాసర్ల రామాంజి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు మర్యాల విద్యార్థులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్ బి14 బాలికలకు ఖో ఖో పోటీల్లో మర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు లో 8 ,9'10వ తేదీల్లో జరిగే 68వ రాష్ట్రస్థాయి అండర్ 17 బాలికల ఖో ఖో పోటీలకు ప్రవళిక, నిహారిక, అక్షయ, ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నిర్మల జ్యోతి శుక్రవారం తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీకాంత్, స్వరూపరాణి, సిద్దులు, రాజు, ముఖీద్, రవీశ్వర్, సుజాత, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, గోపాల్, సుష్మ, భవానిలను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి నిల్

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-వలిగొండ

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి, వనరులను విధ్వంసం చేసి అభివృద్ధి చేయలేదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆరోపించారు.ప్రస్తుత సీఎం మూసీ కాలుష్యాన్ని రూపుమాపడానికి కంకణబద్ధులై తన పుట్టినరోజు మూసీనదిలో పాదయాత్ర చేసి అన్ని రంగాల కులవృత్తుల సమస్యలు తెలుసుకుని సమస్య నుండి విముక్తి కలిగించడానికి వచ్చిన సీఎంకు శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రాకతో శివలింగం శివమెత్తిందని, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ నుండి,మూసీ కాలుష్యం నుండి రానున్న రోజుల్లో విముక్తి కలగనుందన్నారు.ఈ ప్రాంతంలోని లక్షలాదిమంది ప్రజలను మూసీ కాలుష్యం నుండి విముక్తి చేయడానికి సీఎం రావడం నా జన్మ ధన్యమైందని తెలిపారు.ఇప్పటివరకు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఏర్పడ్డాక మూసీ కాలుష్యాన్ని పార దోలడానికి మొట్టమొదట పాదయాత్ర చేసింది సీఎం రేవంత్‌రెడ్డి అని కొనియాడారు.

సీఎంకు స్వాగతం పలికిన తంగెళ్లపల్లి రవికుమార్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీ నరసింహా స్వామి దర్శనానికి రాగా టీపీసీసీ డెలిగేట్ సభ్యులు, ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రణాళికా బోర్డు సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్ పుష్పగుచ్ఛం శుక్రవారం అందజేశారు. ఘనంగా స్వాగతం పలికారు.

సఖీకేంద్రాన్నిసందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వం నుండి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నటువంటి సఖీకేంద్రాన్ని సందర్శించారు. సఖీ కేంద్రంలోని సిబ్బందిని వారి వారి బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. సార్ప్ సంస్థ (సఖీసపోర్ట్ సంస్థ) డాక్టర్ ప్రమీల 2019 నుండి మొత్తం సఖీలో నమోదైన కేసుల గురించి వివరించారు.మొత్తంగా ఇప్పటివరకు 1311 కేసులు నమోదయ్యాయని, షెల్టర్, సిబ్బంది చేసే సేవలు బాగున్నాయని ప్రశంసించారు. వీరితో పాటు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి నర్సింహారావు, సీడీపీఓలు స్వరాజ్యం, శైలజ పాల్గొన్నారు



నేడు రామన్నపేటకు మంత్రి తుమ్మల రాక

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలోని వ్యవసాయమార్కెట్ యార్డ్ ఎదురుగా నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని ప్రారంభించడానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈనెల 9న రామన్నపేటకు రానున్నారని పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రూ1.50 కోట్ల వ్యయంతో 4200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆధునిక హంగులతో రెండు అంతస్తులుగా నిర్మించిన నూతన భవనాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభించనున్నారని తెలిపారు. ఆయనతో పాటు జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమకుమార్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరుకానున్నారని తెలిపారు.పీఏసీఎస్‌చైర్మెన్లు, డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు.

అక్రమ అరెస్టుల పట్ల సీపీఐ(ఎం) ఖండన

నవతెలంగాణ-భువనగిరి

సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సీపీఐ(ఎం),ప్రజాసంఘాల నాయకులను అక్రమ అరెస్టును సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు.సీపీఐ(ఎం) ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని ఎక్కడాచెప్పలేదని, ప్రభుత్వ యంత్రాంగం అనవసరమైన అత్యుత్సాహం ప్రదర్శించొద్దని హితవు పలికారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం, సాయం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట శుక్రవారం, పల్లె లలిత మల్లేష్ కుమార్తె వివాహ వేడుకలో మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్యప్రకాష్ పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో శుక్రవారం కమలమ్మ జనార్ధన్ గార్డెన్ లో ఆర్పి గొట్టిపాముల ధనలక్ష్మి కుమారుని వివాహం ,పద్మావతి గార్డెన్లో . చింతకింది రామానుజం కూతురు వివాహం దినేష్‌గార్డెన్‌లో శ్రీనివాస్ కుమారుని వివాహ వేడుకలలో, మాజీ శాసన సభ్యురాలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య,పార్టీ పట్టణ అధ్యక్షులు,పుట్ట మల్లేష్‌గౌడ్, పత్తి వెంకటేష్, సీనియర్ అడ్వకేట్ గొట్టిపాముల బాబురావు, దయ్యాల సంపత్, కందుల రామన్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి ఇక యాదగిరిగుట్ట

- అన్ని రికార్డుల్లో మార్చాలని సీఎం ఆదేశం
- పెండింగ్ పనులన్ని పూర్తి చేయాల్సిందే
- నిధుల విడుదలకు అధికారులు ఆదేశించిన రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



గత ప్రభుత్వం యాదాద్రిగా మార్చిన యాదగిరిగుట్టను ఇకనుండి మళ్లీ యాదగిరిగుట్టగానే వ్యవహారంలోకి తీసుకురావాలని ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించింది.అందుకు అనుగుణంగా అన్ని రికార్డులను మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శుక్రవారం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పట్టణంలోని ప్రెసిడెన్సీ సూట్‌లో గుట్ట అభివృద్ధిపై వైటీడీఏ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆలయానికి సంబంధించిన అన్ని పెండింగ్ పనులను భూ సేకరణ పూర్తి చేయాలన్నారు.అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని అధికారులు ఆదేశించారు ఆలయానికి సంబంధించిన పెండింగ్ పనులు కూడా పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు.యాదగిరిగుట్టకు టీటీడీ తరహాలో టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని అధికారులకు సీఎం వివరించారు.టెంపుల్ బోర్డ్ ఏర్పాటు చేసింది కావాల్సిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.టీటీడీ తరహాలో టెంపుల్ కమిటీ ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు.ఆ స్థాయిలోనే బోర్డు ప్రాథమిక ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరి గుట్ట టెంపుల్ బోర్డుఉండాలన్నారు.గోశాల సంరక్షణకు కూడా ప్రత్యేక పాలసీని తీసుకురావాలని



అధికారులు సూచించారు .కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు.విమాన గోపురానికి బంగారు తాపడం పనులు వేగవంతం చేసి వచ్చే బ్రహోత్సవాల నాటికి పూర్తి చేయాలన్నారు.పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్టు అందించాలన్నారు.మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు ప్రపోజల్‌తో రావాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో రాష్ట్ర సీఎస్ శాంతాకుమారి,మంత్రులతో పాటు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

నరసింహుని సన్నిధిలో సీఎం రేవంత్

ఘన స్వాగతం పలికిన నాయకులు

ఆలయంలో ప్రత్యేక పూజలు

సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహాస్వామిని దర్శించుకున్నారు.ఉదయం 11 గంటల సమయంలో హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎంకు నాయకులు ఘన స్వాగతం పలికారు.అక్కడి నుండి ప్రెసిడెంట్ సూట్ కెళ్ళి అక్కడినుండి సహచర మంత్రులతో కలిసి కొండపై చేరుకున్నారు,ముందుగా విష్ణు పుష్కర్ వద్దకు వెళ్లి సంకల్పపూజ నిర్వహించారు .ప్రధానాలయం పక్కన ఉన్న అఖండ జ్యోతి వద్ద చేరుకొని దీపారాధన చేశారు.అక్కడ కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం ప్రధానాలయం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయంలో జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు.ఆలయంలోని ధ్వజస్తంభం నమస్కరించి పూజలు చేశారు.ముఖమండపం వద్ద ఉన్న ఉత్సవమూర్తులను దర్శించుకున్నారు.అర్చకుల ఆశీర్వచనం అనంతరం దేవస్థానం అధికారులు సీఎం మంత్రులకు స్వామివారి చిత్రపటాలను, ప్రసాదం అందజేశారు.ముఖ్యమంత్రి వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి,ఎమ్మెల్యేలు బాలునాయక్,కుందూరు జయవీర్‌రెడ్డి, వేములవీరేశం, కాల యాదయ్య, బత్తుల లక్ష్మారెడ్డి, దానం నాగేందర్, కలెక్టర్ హనుమంతరావు, దేవస్థానం ఈవో భాస్కర్‌రావు పాల్గొన్నారు.

మూసీ పునర్జీవన పథకం కార్యక్రమంలో నిలిచిన హైలెట్స్

నవతెలంగాణ-భువనగిరి

-ఆలస్యంగా ప్రారంభమైన మూసీ పునర్జీవన సభ. ఎల్ఈడి స్క్రీన్‌ల ఏర్పాటు
- పోలీస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు.
-మూసి కాల్వ మధ్యలో ఉన్న భీమ లింగానికి పంచామృతాలతో అభిషేకం చేసిన సీఎం.
- భీమలింగాన్ని రెండు చేతులతో ఆ లింగనం చేసిన సీఎం.
- పురుషుల, మహిళల రోప్ టీములు పటిష్ట భద్రత. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, అశ్వదళం మొహరింపు.
- ట్రాఫిక్ ను క్రమబద్ధీకరణ చేయడంలో ట్రాఫిక్ పోలీసులు విఫలం.
- వాహనాలకు సరైన పార్కింగ్ ఏర్పాటు చేయలేదు.
-కాంగ్రెస్ మూడు రంగుల కండువాలు కాకుండా ఆకుపచ్చ రంగుల కండువా వేసుకున్న సీఎం, మంత్రి, ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యేలు, మురుగు నీటిని చేతిలోకి తీసుకొని పరిశీలించిన సీఎం. రిస్క్ టీం బెలూన్ బోటులో ఎక్కి ప్రయాణించిన సీఎం.
-ముదిరాజ్ మత్స్యకారులతో, గౌడ, కుమ్మరి, రైతులతో మాట్లాడిన సీఎం.
-అడుగడుగునా ఫ్లెక్సీలు. కేటీఆర్‌ను ఉద్దేశించి కోరిక వచ్చి చూడు అని ఎమ్మెల్యే ఫ్యామిలీ విమర్శలు.
- బిల్లా, రంగా, చార్లెస్ శోభరాజ్‌లతో బీఆర్ఎస్ నాయకులను పోల్చిన కాంగ్రెస్ నాయకులు
- మండల, నియోజకవర్గ, యాదాద్రి భువనగిరి జిల్లా, నల్లగొండ జిల్లా కేంద్రం, హైదరాబాద్ జర్నలిస్టులతో కిటకిటలాడిన రోడ్లు.

సీపీఐ(ఎం) కార్యదర్శిగా దోడ యాదిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సీపీఐ(ఎం) నారాయణపురం మండల కార్యదర్శిగా గుజ్జ గ్రామానికి చెందిన దోడ యాడిరెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం మండలకేంద్రంలో నిర్వహి ంచిన మహాసభలో ఎన్నికయ్యారు.కార్యదర్శి వర్గ సభ్యులుగా పిట్ట రాములు, ఐతరాజు గాలయ్య,జనగాల నర్సింహ,చింతకాయల నర్సింహ, మల్లెపల్లి లలిత,గుంటోజు శ్రీని వాసచారి ఎన్నికయ్యారు. మండలకమిటీ సభ్యులుగా గుండుజంగయ్య,దౌల జంగయ్య, సురివి కృష్ణ,రాచకొండ కృష్ణ,చాడ నర్సింహ, కుగుడాల మంగమ్మ,శివశెట్టి లాలయ్య, రావిరాల మల్లేష్,దొంతగోని శంకరయ్య, కేశిరెడ్డి జయమ్మ,కడతాల భిక్షం,బద్దుల వెంకటేశం లను ఎన్నుకున్నారు.మండలానికి సాగునీటి సమస్య పరిష్కరించాలని,రాచకొండ అడవిభూములను సాగు చేసుకుంటున్న వారికి పట్టాలివ్వాలని,మండలకేంద్రంలోని పీహెచ్‌సీని 50 పడకల ఆస్పత్రిగా మార్చాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మహాసభ తీర్మానాలు చేసింది.ఈ సందర్భంగా దోడ యాదిరెడ్డి మాట్లాడుతూ తన శక్తి వంచన లేకుండా ప్రజాసమస్యలపై పోరాడుతానని, పార్టీని అన్ని తండాలు,ఆవాసాగ్రామాల్లో బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.



సర్పంచుల బకాయి బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని జాల గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డిని శుక్రవారం ఉదయం పోలీసులు అరెస్టు చేశారు.జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసిన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నాయకులు,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేష్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ సర్పంచుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కరించకపోగా ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచులను అవమానపరిచే విధంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. సర్పంచులకు రావాల్సిన అభివృద్ధి పనుల బకాయి బిల్లులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకులజస్వంత్, బూర్గు నర్సిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్యగౌడ్, కనకయ్య, నాగిర్తి గోపి పాల్గొన్నారు.



ప్రజల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

ప్రజాసమస్యలను వెలిక్కితీస్తూ, ప్రజా సమక్షల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.మండలకేంద్రంలోని ఎస్ఎల్ఎన్ఎస్ మినీ ఫంక్షన్‌హాల్‌లో ఆ పార్టీ మండల ఎనిమిదవ మహాసభ శుక్రవారం ఉత్సాహభరితంగా నిర్వహించారు.మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి అరుణపతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం అమరవీరులు సీతారాం ఏచూరి, పిట్టల శ్రీనివాస్‌కు పూలమాలలేసి జోహార్లర్పించారు.అనంతరం నిర్వహించిన మహాసభలో అ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ దేశంలో నిస్వార్థంగా, నిజాయితీగా ప్రజల పక్షాన పోరాడుతూ నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ తమదన్నారు.కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉన్నప్పుడు ప్రజల గొంతుకై నిలిచే వారని, పెట్టుబడిదారులు పార్లమెంటరీ వ్యవస్థలోకి వచ్చాక డబ్బులు ఉన్నవారు మాత్రమే చట్టసభల్లోకి వెళ్తున్నారన్నారు.దీంతో పేదల గొంతు వినిపించేవారే కరువయ్యారన్నారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజల పట్ల చిత్తశుద్ధిగా వ్యవహరించడం లేదన్నారు.మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. దేశ సంపదను దోచుకుంటున్న శత కోటీశ్వరులకు రూ.లక్షల కోట్లు రైతులిస్తున్నారని ఆయనమర్శించారు.నిత్యావసరవస్తువుల ధరలు పెంచి పేదలపై పెనుభారం మోపుతున్నారన్నారు.రైతు, కార్మిక వ్యతిరేకచట్టాలు తెస్తూ కారోరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారంటీల అమలు చేయక కాలయాపన చేస్తూందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలందరికి అందివ్వాలని



ఆయన డిమాండ్ చేశారు. రామన్నపేటలో ఏర్పాటు చేయతలపెట్టిన కాలుష్య ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేసే వరకు ఉద్యమపించాలని పిలుపునిచ్చారు. రామన్నపేట మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) పార్టీ సంఘటిత ఉద్యమాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ మహాసభలో ఆ పార్టీ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, వనం ఉపేందర్, ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహాచారి, బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, మీర్ ఖాజా అలీ, మండల కమిటీ సభ్యులు జంపాల అండాలు, మామిడి వెంకట్‌రెడ్డి, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, గన్నెబోయిన విజయభాస్కర్,భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, వేముల సైదులు, రషీద్, గణేష్, గొరిగె సోములు, గంటపాక శివకుమార్, గోగు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండల త్రిబుల్ ఆర్ బాధితుల ఐక్యవేదిక నాయకులను శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శనం చేసుకొని వలిగొండ మండలం సంగెం,భీమలింగం పరివాహక ప్రాంతాన్ని పరిశీలించేందుకు వస్తున్న క్రమంలో వ్యవసాయకార్మికసంఘం, రైతు సంఘం నాయకులను అరెస్టు చేసి చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.కాంగ్రెస్ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మార్చాలని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పిందని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాకు వస్తున్న క్రమంలో వినతిపత్రం ఇచ్చేందుకు సిద్ధమవుతున్న తరుణంలో పోలీసులు ఉదయాన్నే అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో బూరుగు కృష్ణారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు కొత్త పర్వతాలుయాదవ్, జక్కిడి గోపాల్‌రెడ్డి,కొండే శ్రీశైలం,డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ, బర్రె రాజు, పల్లె శివకుమార్, లిగుళ్ల శ్రీనివాస్, పబ్బు శివకుమార్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ ,



చౌటుప్పల్‌లో..

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ రాజేష్,పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు, బందెల ఎల్లయ్య ఉన్నారు.

ఆలేరుటౌన్: అలేరు మండల కేంద్రంలో శుక్రవారం



ఆలేరులో...

అఖిలపక్ష కమిటీ, రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ



అడ్డగూడూరులో..

సభ్యులను ముందస్తుగా అరెస్టు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని, యాదగిరిగుట్టలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా అరెస్టులు సరికావని అఖిలపక్ష కమిటీ సభ్యులు చెప్పారు అక్రమ అరెస్టులను అఖిలపక్ష కమిటీ తరపున ఖండిస్తు న్నామని తెలిపారు అరెస్టయిన వారిలో పసుపునూరి వీరేశం, చెక్క వెంకటేష్, జూకంటిపౌల్,కళ్లెపు అడవయ్య, మొరిగాడి చంద్రశేఖర్, బాంబే రవి, బందేల సుభాష్ ఉన్నారు.

భువనగిరికలెక్టరేట్ : రేవంత్ రెడ్డి ముసి పునర్జీవ పాదయాత్రలో భాగంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి సాక్షిగా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్లీ లక్ష్మీనరసింహస్వామి దీవెనల కోసం ఏ మొహం పెట్టుకొని ఆ భగవంతున్ని కోరుకుంటున్నావని ప్రశ్నించారు.అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ భువనగిరి టౌన్ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ములకలపల్లి మాజీ ఎంపీటీసీ ప్రతిభా రాజేష్‌నాయక్, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, మండల అధ్యక్షులు జనగాం పాండు, ప్రజాసంఘాల నాయకులు ,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, ఎస్ఎఫ్ఐ నాయకులు చింతల శివ, ప్రజాసంఘాల నాయకులు రాజేష్‌నాయక్ ఉన్నారు.

అడ్డగూడూరు :సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేసిన పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం,ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా నిర్బంధాలవైపే అడుగులు వేస్తున్న పరిస్థితి కనబడుతుందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఈ విధమైన వైఖర్ని అవలంబించినప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అక్రమ అరెస్టులు ఉండవని, నిర్బంధాలు,ఉండవని స్వేచ్ఛగా మాట్లాడుకోవచ్చని ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు ఉంటుందని చెప్పారని గుర్తు చేశారు.



భువనగిరిలో...

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంతో పాటు మండలంలోని వెల్లంకి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినవేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నపేటలోని సుభాష్‌సెంటర్‌లో, వెల్లంకి గ్రామంలోని గ్రామపంచాయతీ వద్దా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, మేడి రవిచంద్ర, పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు అయిటిపాముల పెద్దులు, నాయకులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, పున్న రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఐటిపాముల పెద్దులు, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రెహాన్, గుత్తా నరసింహారెడ్డి, ఆకవరపు మధుబాబు, ఎండి నాసర్, సాల్వేరు లింగం, గొలుసుల ప్రసాద్ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..

భువనగిరికలెక్టరేట్ : జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు,నాయకులు ఉగ్గి ప్రసాద్, తోటకూరి పరమేష్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం రైల్వే స్టేషన్ ముందు, కైసర్ టీ స్టాల్ వద్ద అభిమానులు నిర్వహించారు. అనంతరం కేకును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సాయి బాబా, ఎండి కైసర్, బాబా అభిమానులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్: చౌటుప్పల్ మండలంలోని దామెరలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి తన క్యాంపు కార్యాలయంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిట్టు సత్యనారాయణ ,పాలకూరి నాగరాజు,అనంతనరసింహ, అలుగు రాంబాబు,వంగూరి యాదయ్య, సురిగి నరసింహ,అన్నం మల్లేష్, శ్రీ రామోజు హరి, వెన్‌రెడ్డి నవీన్‌రెడ్డి, ఏదుళ్ల నరేందర్‌రెడ్డి,బొల్ల మల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని కురుమేడు గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ యువజన నాయకులు చిక్కొండ సాయిరాం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా చిక్కొండ సాయిరాం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా నెరవేరుస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ జనాభా సర్వే చేస్తున్నప్పటికీ కొంతమంది రాజకీయ ప్రత్యర్థులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గజ్జ అనిల్ గౌడ్, నాదరి సత్యనారాయణ, జంగయ్య రాములు, కుంభం మహేశ్, శివ, పోలమోని రాజు, ఆనంద్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | నవంబర్ 09, 2024 | www.navatelangana.com

'మాదకద్రవ్యాలను నిర్మూలించాలి'

నవతెలంగాణ-అర్వపల్లి

డ్రగ్స్, గంజాయి, మద్యపానం, ధూమపానం లాంటి మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని జడ్పీహెచ్ఎస్ తిమ్మాపురం ప్రధానోపాధ్యాయుడు కుంభ ప్రభాకర్ కోరారు. శుక్రవారం పాఠశాలలో ప్రతిజ్ఞ సమయంలో దురలవాట్లను నిర్మించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మద్యపానం లాంటి దుర్ వ్యసనాలు విద్యా గ్రామంలోనివారు గాని ఎవరైనా పై అలవాట్లకు లోను కాకుండా సమిష్టిగా నిర్మూలించాలని కోరారు. వ్యసనాలకు లోనై జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సయ్య ఉపేందర్, కృష్ణయ్య ,కొండ వెంకన్న , సి హెచ.రవీందర్ ,కే రవీందర్, సీనయ్య ,శ్రీనివాస్, శేఖర్, మాధవి, రెహనా బేగం, రామాంజనేయులు, మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన సందర్భంగా ట్రాఫిక్ జామ్

- అరగంటకు పైగా ట్రాఫిక్ జామ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామంలో వాహనాలను నిలిపివేయడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది.చిట్యాల నుంచి భువనగిరి కి వచ్చి వాహనదారులు , మినీ వాహనాలు అతిపెద్ద వాహనాలు ఉండడంతో సుమారు అరగంటకు పైగా వాహనాలను నిలిపివేశారు. దీంతో ఈ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు కొంత ఇబ్బంది పడ్డారు. సీఎం తిరుగు ప్రయాణంలో వెళ్లిపోయిన అనంతరం ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

నలగొండ ప్రజల బతుకులు మారొద్దా...

- బిల్లా రంగాలు దోపిడీ చేశారు
- మూసీ పునర్జీవనం చేయడం సంతోషం
- మా సీఎం రేవంత్‌రెడ్డి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి





ఒకవైపు ఫ్లోరైడ్ తో మరోవైపు మూసీ కాలుష్యంతో అనేక అవస్థలు పడుతూ దుర్భర జీవితాలు కలుపుతున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల బాగుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ పునర్జీవనం చేస్తుంటే బీఆర్ఎస్,బీజేపీలు నాయకులు అడ్డుకోవడం హాస్యాస్పదమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు.మూసీ పునర్జీవన పథకంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలం సంగెం గ్రామం వద్ద నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్రలో పాల్గొని అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు.నలగొండ ప్రజల బతుకులు మారొద్దా అని ప్రశ్నించారు.రాష్ట్రాన్ని కేటీఆర్ హరీష్ రావులు బిల్లా రంగాల మాదిరిగా దోపిడీ చేశారన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లాగా ఫామ్ హౌస్‌లో పండుకోకుండా నిరంతరం ప్రజల మధ్యలో ఉన్న వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తను శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదం తీసుకొని మూసీ పునర్జీవన పరిశీలన కార్యక్రమంలో పాల్గొనడానికి రావడం అభినందనీయమన్నారు.ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.బిల్లా రంగాలు డోజర్ కింద పడుకొని మూసీ పునర్జీవనాన్ని అడ్డుకుంటామని చెప్పడాన్ని ఎద్దేవా చేశారు తెలంగాణ ఉద్యమ కాలంలో పెట్రోల్ వేసుకున్న వ్యక్తికి అగ్గిపెట్టే దొరకలేదని హరీష్‌రావును ఉద్దేశించి మాట్లాడారు. కేటీఆర్ జైలుకెళ్లి యోగా చేసి పాదయాత్ర చేస్తాననడం గమ్మత్తుగా ఉందన్నారు.యోగా చేసి పాదయాత్ర కాదని దొంగతనం చేసి పాదయాత్ర చేస్తాడని విమర్శించారు.30 ఏండ్లకే 60 ఏండ్ల వ్యక్తి లాగా ఈ ప్రాంత ప్రజలు మారుతున్నారని తెలిపారు.ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇస్తానని చెప్పి కోట్ల రూపాయలు స్వాహా చేశారన్నారు.నల్గొండ ఎస్ఎల్బీసీ తురంగమార్గానికి రూపాయలు 4600 కోట్లు కేటాయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.మూసీప్రక్షాళనతో పాటు బస్వాపురం గంధమల్ల ప్రాజెక్టులలోకి నీళ్ల తెస్తామన్నారు.మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని అడ్డుకుంటే నలగొండ ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.ఇకనైనా బుద్ధి తెచ్చుకొని మాట్లాడాలని హితవు పలికారు.ప్రస్తుత ఐదేండ్లతో పాటు రానున్నకాలంలో మరో ఐదేండ్లు రేవంత్‌రెడ్డి ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తాడని తెలిపారు.ఈ ప్రాజెక్టు 6 సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అందుకోసం మరోసారి కూడా ప్రజలు ఎన్నుకుంటారని తెలిపారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కోరిక మేరకు మూసీ కాలువపై శివన్న గూడెం ఇతర బిడ్జిలను సీఎం రేవంత్‌రెడ్డి అనుమతితో పూర్తి చేస్తామని తెలిపారు.

విషపు గరళాని తీసివేస్తున్న రేవంత్‌రెడ్డి

ఎమ్మెల్యేకుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ఆ శివుడు సముద్రం చిలికినప్పుడు వచ్చిన విషపు గరళాన్ని గొంతులో దాపెట్టుకుంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ పునర్జీవనంతో రసాయనాలను శుద్ధి చేసే కార్యక్రమం చేపట్టారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. వలిగొండ మండలం సంగెం గ్రామ మూసీ పునర్జీవన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనంతల తాను మూసీ ప్రక్షాళనపై ఆలోచించి బహత్రమైన ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. మూసి ప్రక్షాళనపై హరీష్‌రావు,కేటీఆర్‌లు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలు పడుతున్న గోసబాధలను చూడాలని హితవు పలికారు.మూసీ పునర్జీవనం కోసం ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తే వేలాదిమంది తరలివచ్చి సంఘీభావం తెలిపారన్నారు.బునాదిగాని, కిరాయిపల్లి, ధర్మారెడ్డి, బొల్లెపల్లి, ఆసిఫ్‌నగర్ కాలువలు పూర్తిచేయాలని కోరామన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని పంపించి నిధులు కేటాయింపచేసిన ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు.గోదావరి జిల్లాలను గండిపేట హిమాయత్‌సాగర్‌లో నింపి మూసీలో ఆ నీటిని కలుపుతామన్నారు.బస్వాపురం ప్రాజెక్ట్ రైతులకు నాటి ప్రభుత్వం పూర్తిస్థాయిలో డబ్బు చెల్లించలేదన్నారు. కుల వృత్తిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారని తెలిపారు.మూసీ పరిహాక ప్రాంతాలకు వర్షాకాలం వస్తే రాకపోకలు బంద్ అవుతాయని అందుకోసం బిడ్జిలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. పిలాయిపల్లి, బునాది గాని, ధర్మారెడ్డి కాల్వల వద్ద మురుగునీటి శుద్ధీకరణ ప్లాంట్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

బొల్లెపల్లిలో ఆగని సీఎం

- నిరుత్సాహపడిన కార్యకర్తలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మూసి పునర్జీవన సంకల్పయాత్ర పాదయాత్రలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శనం చేసుకొని సంగెంలో పాదయాత్ర సందర్భంగా పర్యటన సందర్భంగా భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆగుతారని భావించి, ఆ గ్రామంలో కార్యకర్తలు కాంగ్రెస్ జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పాటు రావి నారాయణరెడ్డి ఫొటోతో వేదిక ఏర్పాటు చేశారు.కానీ సీఎం రేవంత్‌రెడ్డి బొల్లెపల్లి గ్రామంలో ఆకపోవడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహపడ్డారు.సీఎం రేవంత్‌రెడ్డి ఆగకుండా వెళ్లడంతో కనీసం ఆ గ్రామంలో కొద్దిసేపు ఆగి బస్సు దిగి అభివాదం చేస్తే బాగుండేదని కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. సీఎం వెళ్లిన వెంటనే కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు రావినారాయణరెడ్డికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ గడ్డమీది పారిజాత వీరస్వామిగౌడ్, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కనుకుంట్ల రేఖబాబురావు, రావినారాయణరెడ్డి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శివరామకృష్ణ

నవతెలంగాణ-బొమ్మలరామారం



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బీమా పథకాలను బ్యాంక్ అకౌంట్ కలిగిన ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శివరామకృష్ణ, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ దివ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మర్యాల గ్రామపంచాయతీ వద్ద ఎస్-ఎస్టీ కీసర సీఎఫ్ఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'జన సురక్ష శాచురేషన్ క్యాంపు' కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతిబీమా పథకం, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.18 ఏండ్ల నుండి 70 ఏండ్ల వరకు గల బ్యాంకు ఖాతాదారులకు అనుకోని దుర్ఘటన దుర్మరణం, వైకల్యం కలిగినా బీమా పథకాలు వారి కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ప్రతి ఒక్కరూ తప్పకుండా తీసుకోవాలని సూచించారు.ఈ పథకంలో చేరిన వ్యక్తి మరణించిన లేక శాశ్వత వైకల్యం పొందిన 2 లక్షల వరకు పొందవచ్చు అన్నారు. పాక్షిక అంగవైకల్యానికి లక్ష రూపాయల బీమా పరిహారం వస్తుందన్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఆర్థిక సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని కోరారు.ఆన్లైన్ మోసాలు, పెట్టుబడులను ఆకర్షితులు కాకుండా బ్యాంకుల ద్వారా ప్రజలకు అందించే ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆడపిల్లల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ లబ్ధి పొందాలన్నారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ జిల్లాఅధికారి వంశీ, ఎస్-ఎస్టీసీఎఫ్ఎల్ మండలకోఆర్డినేటర్ ఎల్లబోయినవిశ్వనాథ్, కౌన్సిలర్లు భానుశ్రీ, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థులు దేశ పురోభివృద్ధికి మాణిక్యాలు

- జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవి

నవతెలంగాణ-భువనగిరి

విద్యార్థులు దేశ పురోభివృద్ధికి మాణిక్యాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి వి మాధవి తెలిపారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బడిలో విద్యను అర్జించే విద్యార్థులను పనికి ఉపయోగించి స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటే రేపటి భావి తరానికి అన్యాయం చేసినట్లుగా అవుతుందన్నారు. బాల కార్మిక చట్టాన్ని కచ్చితంగా అమలు జరిపి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని దీనిపై జిల్లా సంక్షేమ శాఖలు వారి పరిధులను అనుసరించి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్ మాట్లాడుతూ అర్హులైన వారు న్యాయ సహాయం, సలహా పొందటానికి ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను సంప్రదించవచ్చని, నాల్సా అప్లికేషన్ ద్వారా కూడా సహాయం పొందవచ్చని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు చదువుతో పాటు వివిధ కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ వారి పురోభివృద్ధికి తోడ్పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పారా లీగల్ వాలంటీర్ బి రాంబాయి పాల్గొన్నారు.

దినసరి కూలి రూ.700లకు పెంచాలి

నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోని రైస్ మిల్లులో పనిచేస్తున్న కూలీలకు దినసరి కూలి రూ.700లకు పెంచాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావుకు శుక్రవారం టీఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షుడు శీతల రోశపతి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలీలను పెంచాలని అదేవిధంగా వెన్స్ లను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్టియుసి అనుబంధ సంఘ అధ్యక్ష కార్యదర్శులు సామల కోటమ్మ చింతకాయల మంగమ్మ వీర్ల సుజాత ఎం మంగమ్మ ఎస్ కె ఫాతిమా స్వరూప పాల్గొన్నారు.

11న కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో సద్దిఏర్పాటు

నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో ఈనెల 11న అయ్యప్ప స్వాములకు సద్ది ఏర్పాటు చేసినట్లు మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస గౌడ్ తెలియజేశారు. 12 గంటల 30 నిమిషాలకు ఫంక్షన్ హాల్ చేరుకొని ఒంటిగంటకు శరణు ఘోష చెప్పుకుని సంధి కార్యక్రమంలో పాల్గొనాలని అయ్యప్ప స్వాములకు ఆయన తెలియజేశారు.

ఏఐటీయూసీ జిల్లా శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఏఐటీయూసీ నలగొండ జిల్లా శిక్షణ తరగతులు ఈ నెల 11వ తేదీన మిర్యాలగూడలో నిర్వహిస్తున్నటు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం సమూలంగా మార్చివేస్తూ పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తుల కనుగుణంగా మారుస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వ్యవస్థ రద్దు కోసం, కనీస వేతనాలు హక్కుల కోసం, ఉద్యోగ భద్రత కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలపై, రాజకీయ పరిస్థితులపై అవగాహన పెంపొందించడం కోసం ఈ నెల 11వ తేదీన మిర్యాలగూడలోని కరీం ఫంక్షన్లో జిల్లా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతుసంగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఎండి సయీద్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి డి లింగా నాయక్ , ఎఐటియుసి డివిజన్ నాయకులు వలపట్ల వెంకన్న,%ంఎ% రహీం, టోని.జానీ, కిరణ్, ఉపేందర్, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

'గురుకుల విద్యార్థులు అంటే ప్రభుత్వానికి పట్టింపు లేదా'

నవతెలంగాణ- దేవరకొండ

గురుకుల విద్యార్థులంటే ప్రభుత్వానికి పట్టింపు లేదని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణఆరోపించారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయన్నారు. .వాంకిడి ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని 60 మంది విద్యార్థులు దవాఖాన పాలైన ఘటన మరువకముందే, మంచిర్యాల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత కు గురయ్యారన్నారు.వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహార అందించి గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలన్నారు. గురుకలలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డాక్టర్ కోడి శ్రీనివాసులుకు సన్మానం

నవతెలంగాణ - చండూరు

సామాజిక సేవ రంగంలో ముందుంటూ, ఇటీవల కాలంలో మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024 ను అందుకున్న గాంధీజీ ఫౌండేషన్ గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులును శుక్రవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థ లో రాష్ట్ర ప్రైవేట్ పాఠశాల సమాఖ్య ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు శ్రీపతి శేఖర్ రెడ్డి, గోపిడి నారాయణరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలకు ఏ సమస్యలు వచ్చిన తన సమస్యగా భావించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. సామాజిక సేవా రంగంలో ముందుంటూ, మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024ను సాధించడం గర్వంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట్ల అనంతరెడ్డి, పుచ్చకాయల వెంకటరెడ్డి, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోన వెంకటేశ్వరరావు, కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, దయాకర్ రెడ్డి, సత్యం, శ్రీనివాస్, యోగేశ్వరరావు, నల్లగొండ ఉపాధ్యక్షులు శిరంశెట్టి శ్రీధర్ బాబు, నల్లగొండ టౌన్ అధ్యక్షులు అజీజ్, జవహర్, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి, సూర్యాపేట ప్రధాన కార్యదర్శి పగడాల ఉపేందర్ రెడ్డి, ఎలినేని రాధాకృష్ణ, యాదాద్రి భువనగిరి ప్రధాన కార్యదర్శి మిర్యాల దుర్గాప్రసాద్, సింగిరెడ్డి ప్రభాకర్, సరికొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహీంద్రా చింట్లు సన్న రకం ధాన్యాన్ని కూడా మిల్లర్లు కొనుగోలు చేయాలి

నవ తెలంగాణ -మిర్యాలగూడ రూరల్

రైతుల పండించిన మహీంద్రా చింట్లు సన్నరకం ధాన్యాన్ని కూడా మిల్లర్లు కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కన్నెకంటి రామకృష్ణ, యాద్గర్‌పల్లి గ్రామ శాఖ కార్యదర్శి వస్కుల సూర్యం అన్నారు. శుక్రవారం వారు స్థానికంగా మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఉన్న రైస్ మిల్లుల యజమాన్యాలు కానీ వ్యవసాయ అధికారులు కానీ రైతులకు ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయకుండా కాలయాపన చేసి తీరా పంటనుర్పిడి సమయంలో మహీంద్రా చింట్ల రకం వల్ల ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పడం ఏంటని వారి ప్రశ్నించారు. కష్టించి పండించిన పంటకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కల్పించడంలో మిల్లర్లు విఫలమయ్యారన్నారు. మిల్లర్లు పైరవీలతో మధ్య దళారులు చెప్పిన ధాన్యం ట్రాక్టర్లను మాత్రమే కొనుగోలు చేస్తున్నట్లు వారు ఆరోపించారు. ఇప్పటికైనా మిల్లర్లు మహీంద్రా చింట్లు సన్న రకం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

ప్రజా సంక్షేమం పట్టని బీఆర్ఎస్, బీజేపీలను నిలదీయండి

- భువనగిరి ఎంపీచామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో లక్షలాదిమంది మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఫ్లోరైడ్ మూసి కాలుష్యం నుండి విముక్తి కలిగించడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రజా సంక్షేమాన్ని అడ్డుకుంటున్నారని,వారిని నిలదీయాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సంగెం వద్ద మూసీ నది ప్రాంతంలో సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర అనంతరం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ 10 నెలల పాలనలో తేడాలు గమనించాలని కోరారు.గతంలో ఏనాడు ముఖ్యమంత్రి సెక్రటేరియట్‌కు రాకుండా తన ఫామ్ హౌస్ లో ప్రజా సమస్యలు విస్మరించి ఎవరికి అందుబాటులో లేకుండా ఉన్నారన్నారు.ప్రస్తుత సీఎం ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తన జన్మదినం సందర్భంగా ఎన్నో కార్యక్రమాలు ఉన్నప్పటికీ అత్యంత విషతుల్యమైన మూసీ నది పునరుద్ధరణకు కంకణబద్ధులై జన్మదినం నాడు పాదయాత్ర చేయడం చరిత్రలో నిలుస్తుందన్నారు.బీఆర్ఎస్ నాయకులకు ప్రజా సంక్షేమం కావాలా వద్దా, అభివృద్ధి జరగాల వద్ద మూసీ ప్రక్షాళన జరగాలా వద్దా ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు.

మూసీ పరివాహ ప్రాంతాన్ని రక్షించడా కే పాదయాత్ర

- ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య

ఉమ్మడి నల్లగొండ జిల్లా మూసీ పరివాహక ప్రాంతా కాలుష్యాన్ని నివారించడానికి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా సంఘం గ్రామంలో పాదయాత్ర చేపట్టడం హర్షణీయమని ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. శుక్రవారం మూసీ నది వెంట పాదయాత్ర అనంతరం కార్నర్ మీటింగ్ వద్ద ఆయన మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి మూసి నది పరివాహక ప్రాంతంలో మూసీ వల్ల ప్రజలు పడే ఇబ్బందులు తెలుసుకోవడానికి ఈ ప్రాంతాన్ని రక్షించడానికి రావడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఆలోచించాలన్నారు.వివిధ కులవృత్తులు వారి బాధలు స్వయంగా తెలుసుకొని సమస్య పరిష్కారానికి నడుం బిగించినట్లు తెలిపారు.సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఇస్తే బీఆర్ఎస్ నాయకులు కోట్లాది రూపాయలు దిగ మింగారని విమర్శించారు.మూసీ రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. ఎవరు అడ్డుపడ్డ మూసీ ప్రక్షాళనను ఆపేది లేదన్నారు.

మూసీ ప్రక్షాళనతో ప్రజల జీవితాల్లో వెలుగులు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-వలిగొండ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూసీనది ప్రక్షాళనలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికే సీఎం రేవంత్‌రెడ్డి సంఘం గ్రామం వద్ద మూసీ నది ఒడ్డున పాదయాత్ర చేయడం చరిత్రలో నిలిచిపోతుందని శుక్రవారం పాదయాత్ర అనంతరం నగరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో మూసీ నది పారుతుందన్నారు.లక్షలాది మంది ప్రజలు మూసీనీటి కాలుష్యం వల్ల పంటలు దెబ్బతిన్నాయన్నారు.ఆరోగ్య సమస్యలు జీవ సంపద నాశనమైతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ నది అభివృద్ధి బోర్డు పేరుతో కోట్లాది రూపాయలు కేటాయించి మూసీని శుద్ధి చేయకుండా వదిలేసిన చరిత్ర బీఆర్ఎస్‌దేనన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన జన్మజన్మ సందర్భంగా మూసీ ప్రక్షాళనకు కంకణబద్ధులై ముందుకు వచ్చారన్నారు.బీఆర్ఎస్,బీజేపీలు మూసీ ప్రక్షాళనకు అనుకూలమా? ప్రతికూలమా? ప్రజలకు చెప్పాలన్నారు.

సమగ్ర శిక్ష కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల సమగ్ర శిక్ష నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గొడుగు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా పోరెల్ల వెంకన్న, కోశాధికారిగా రాధారపు సోమేశ్, ఉపాధ్యక్షులుగా ఆర్.సుస్మిత, పెరుమాళ్ళ రాజీవ్, కార్యవర్గ సభ్యులుగా ఆర్. స్వప్న, బి కవిత, ఏ.వాణి, కే.సత్యనారాయణ, బి.పార్వతమ్మ, ఎస్.వాణిశ్రీ, ఆర్.నీరజ, జి.సునీతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గొడుగు సోమేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజ్ చేస్తూ అప్పటిదాకా ఎంటిఎస్ ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

పట్టపగలే లైట్లు వెలుగుతున్నా.. పట్టింపు లేదా..?

- మండలంలో పలు గ్రామాల్లో రాత్రింబవళ్ళు వెలుగుతున్న వీధి దీపాలు

నవతెలంగాణ -చండూరు



మండలం లోని ఏ గ్రామంలో వీధి దీపాలు పగలు, రాత్రి అనే తేడా లేకుండా వెలుగుతున్న గ్రామ పంచాయితీ సిబ్బంది పర్యవేక్షణ లోపంతో వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపిస్తున్నాయి. మండలం లో 17 పంచాయతీయులు ఉన్నాయి.గ్రామాల్లో వీధి లైట్లు గత రెండేళ్లుగా వెలుగుతూనే వున్నాయి.దీంతో విలువైన విద్యుత్ వృథా అవుతుందన్న విమర్శలు మండలం లో వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మండలంలోని కొండాపురం గ్రామంలో పరిశీలించగా ఓ స్తంభానికి నిత్యం లైటు వెలుగుతూ కనిపించింది. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను గ్రామపంచాయతీ సిబ్బంది, పాలకవర్గం పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మండలం లోని పలు గ్రామాలలో కొన్ని స్తంభాల వద్ద అసలే రాత్రిపూట వీధిలైట్లు వెలగడం లేదని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తుంటే కొన్ని స్తంభాల వద్ద పగలు రాత్రి తేడా లేకుండా వృథాగా వీధి దీపాలు వెలుగుతున్నాయి. విద్యుత్తును ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా కొన్ని గ్రామాల్లో అఫ్ ఆన్ స్విచ్ లు ఏర్పాటు చేసిన వాటిని ఆర్పే వారు లేరు. కొన్ని గ్రామాల్లోకి ఆఫ్ ఆన్ స్విచ్ లు లేవు. దీంతో పగలు, రాత్రి, వెలుగడంతో గ్రామ పంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి. మండలం లోని శిరద్ద పల్లి , కస్తాలలో రాత్రి పగలు తేడా లేకుండా వెలుగుతూనే వున్నాయి. అధికారులు స్పందించి గ్రామాల్లో వీధిలైట్లకు ఆఫ్ ఆన్ స్విచ్ లు ఏర్పాటు చేసి ప్రతి నిత్యం ఉదయం ఆర్పేలా చూడాలని కోరుతున్నారు.

తెలంగాణ పునర్నిర్మాణ సాధకుడు రేవంత్ రెడ్డి

- ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి



తెలంగాణ పునర్నిర్మాణ సాధకుడు సీఎం రేవంత్ రెడ్డి అని తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. మండల కేంద్రం చౌరస్తాలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి 55వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుంకరి జనార్దన్,మూల అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మి లాల్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్,నాయకులు బత్తుల శ్రీను, భాస్కర్ నాయక్, పత్తేపురం సరిత నాగార్జున,గిలకత్తుల ప్రియలత రాము గౌడ్, దానియేలు పత్తేపురం సుధాకర్, ఎల్సోజు నవీన్,యాదగిరి తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాకర్ స్టీమ్ ఆధ్వర్యంలో సీఎం పుట్టినరోజు వేడుకలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వాకర్స్ టీం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు మొగుళ్ల జితేందర్, బత్తుల శ్రీనివాస్, గిలకత్తుల రాము గౌడ్, మాజీ ఎంపిటిసి దుప్పెల్లి అబ్బాస్, జిల్లా మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఖలీమ్, వాణిజ్య సెల్ నాయకుడు రాపాక సోమేశ్, మామిడాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగయ్య, నాయకులు మధుకర్ రెడ్డి, రమేష్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

నాగారం: సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్మకంటి సోమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ సిఎం ప్రజాపాలనను విజయవంతంగా కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, కన్నెబోయిన వెంకటభిక్షం, ఆలకుంట్ల బాలకృష్ణ పాల్వాయి పరుషరాములు మంగదుడ్ల దశరథ, చిత్తలూరు వెంకన్న, లింగాల నర్సయ్య, హుస్సేన్, ఆవుల వెంకన్న, గుండేటి సురేష్, గద్దల సైదులు, చిలుక నరేందర్ రెడ్డి, నరేష్, చేను ఉమేష్, కన్నెబోయిన నాగరాజు, గద్దల రాజు, జానీ, రమేష్, మహేష్, శ్రీను పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | నవంబర్ 09 , 2024 | www.navatelangana.com

శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ -చండూరు

మండలం లోని బోడంగిపర్తి గ్రామంలో కొలువై ఉన్న పద్మావతి అలివేలుమంగా సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారి 21వ ఎక వింశతి బ్రహ్మోత్సవ వేడుకలు ఈనేల 9 తేది శనివారం ప్రారంభమై 11వ తేది సోమవారం వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగునట్లు మంచి కంటి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ మంచికంటి వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 న స్వామి వారి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. 21సంవత్సరాల నుండి స్వామి వారి బ్రహ్మోవాలను వైభవంగా నిర్వహింస్తున్నామన్నారు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

చదువు జీవితాన్ని మారుస్తుంది



నవతెలంగాణ -నకిరేకల్

ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకునేందుకు చదువు ఎంతో ఉపయోగపడుతుందని, చదువు జీవితాన్నే మార్చేస్తుందని సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్య వర్, జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరిఫ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గురుకుల పాఠశాలలో మండల న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 19 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలు నిర్వహించినట్లయితే లీగల్ సర్వీస్ ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంబయ్య, న్యాయవాదులు బి ప్రకాష్ రావు, కొండ యాదగిరి, అక్కినేపల్లి వీరస్వామి, డి సోమయ్య వంగూరి వెంకన్న, పులి పాపయ్య, వీ. నర్సిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

- సీఎం రేవంత్ రెడ్డికి వినతి



నవతెలంగాణ-వలిగొండ

మూసీ పునర్జీవనంలో భాగంగా మండలంలోని సంఘం గ్రామానికి పాదయాత్రకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డికి సీపీఐ(ఎం) పలు డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం సభా వేదికపై వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి వినతిపత్రం అందజేశారు భీమలింగం, ధర్మారెడ్డిపల్లి కాలువ ఆసిఫ్‌నగర్ కాలువ వద్ద ఎస్‌టీపీ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేసి కాళేశ్వరం కాలువ ద్వారా గోదావరి జలాలను అందించాలన్నారు. గోకారం పహిల్వాన్ పురం గ్రామాల చెరువులను మినీ రిజర్వాయర్లుగా మార్చాలన్నారు

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వ్యవసాయ విస్తరణ అధికారి సస్పెండ్

- మండల వ్యవసాయ అధికారి , ఏ ఈ ఓ కు షోకాజ్ నోటీస్
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించినందుకుగాను గుర్రంపోడు మండలం, కొప్పోలు క్లస్టర్ గ్రేడ్ -2 వ్యవసాయ విస్తరణ అధికారి ఆర్. రామాంజనేయులును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సస్పెండ్ చేశారు. శుక్రవారం ఆమె గుర్రంపోడు మండలం ,కొప్పోలు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంలో విధుల పట్ల నిర్లక్ష్యాన్ని వహించినందుకుగాను వ్యవసాయ విస్తరణ అధికారిని సస్పెండ్ చేశారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను గుర్రంపోడు మండల వ్యవసాయ అధికారి కే. మాధవరెడ్డికి షో కాజ్ నోటీస్ జారీ చేశారు. అంతేకాక ఇదే కారణం పై చింతపల్లి అవుట్ సోర్సింగ్ వ్యవసాయ విస్తరణ అధికారి కే. మౌనికకు షోకాజ్ నోటీసులను జారీ చేశారు.

కాలుష్యరహిత మూసీయే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ,అంగన్వాడీ కేంద్రాలలో పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ నవీన్ మాట్లాడుతూ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ గుండా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రవహిస్తున్న మూసీ పరివాహక ప్రాంత ప్రజల కష్టాలను చూసి చలించారన్నారు.తాను పండించిన పంటను తాను తినలేని పరిస్థితి, అమ్మలేని పరిస్థితిలో ఉన్న రైతన్న ఆవేదనను అర్థం చేసుకొని మూసీప్రక్షాళన చేపట్టారన్నారు.కలుషితమైన నీరు తాగి అంగవైకల్యంతో బాధపడుతున్న అక్కచెల్లెళ్ళు, అన్నతమ్ముల ఆవేదనను అర్థం చేసుకుని దుర్గంధం వెదజల్లుతూ ప్రవహిస్తున్న మూసీని సుందరీకరించి మూసీపరివాహక ప్రాంతంలో సాగు, తాగు నీరందించాలనే లక్ష్యంతో మూసీ శుద్ధికి పూనుకున్నారన్నారు.ఐఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, నాయకులు బోడ నరేష్, సీత సత్యనారాయణ, కారె రమేష్, వట్టేపు వెంకటేష్, గడ్డమీది రామచందర్, సైదాపురం ప్రశాంత్, ఏదు నర్సింహులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. నడిగూడెం మండల పరిధిలోని వల్లపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో 39.5 లక్షలతో నిర్మించిన ఎరువుల గోడౌను ప్రారంభించారు. అనంతరం సిరిపురం గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి నూతన పాలకమండలి సభ్యులచే ఎమ్మెల్యే సమక్షంలో ఈవో ప్రమాణ స్వీకారం చేయించారు. సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ వినతి పత్రం అందించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాగిత రామచంద్రపురం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ కాలనీకి 25 కెవి విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రారంభించారు. సిసి రోడ్లు, ఎస్సీ కాలనీలో గల పాఠశాలలో 12 లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడి నూతన భవనమునకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిఓ పద్మ, ఆర్డిఓ సూర్యనారాయణ, మండల తాసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎంపీఓ విజయకుమారి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లావణ్య, ఏపి ఎం రామలక్ష్మి, నడిగూడెం పిఎస్ఈఎస్ చైర్మన్ కొల్లు రామారావు, రామచంద్రపురం పిఏసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నళిని రెడ్డి, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్న శ్రీనివాస్, గడ్డం మల్లేష్, సురేందర్ రెడ్డి, శెట్టి సతీష్, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ప్రాక్టీస్ పరీక్ష



నవతెలంగాణ- చిట్యాల

పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ప్రాక్టీస్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షను మండల విద్యాధికారి పి సైదా నాయక్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిలక రాజు శ్రీనివాస్,కోణం శ్రీనివాస్,ఏ పద్మజా, ఏ కవిత,ఎన్ సైదులు,సిహెచ్ ప్రసన్న,జి శైలజ,జె మంజుల,సిహెచ్ శంకరయ్య,ఎం జానకి,ఎం సౌమ్య,పి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఎక్కువగా... రోడ్డు ఇరుకుగా

- ఏడెనిమిది దశాబ్దాలుగా అదే ఇరుకురోడ్డు
- ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు

నవతెలంగాణ-రామన్నపేట



1952 నుండి 2009 వరకు శాసనసభ నియోజకవర్గ కేంద్రంగా బాసిలిన రామన్నపేట పట్టణంలో నెహ్రూరోడ్, సుభాష్‌రోడ్‌లో రోజురోజుకు ట్రాఫిక్ ఎక్కువ కావడంతో రోడ్డు ఇరుకుగా మారింది. నెహ్రూ రోడ్డులో మల్లికార్జున రైస్‌మిల్ నుండి పాత బస్టాండ్ వరకు అత్యంత ఎరుకుగా ఉంది.ఈ రోడ్డు వెడల్పు కేవలం 10 నుంచి 18 ఫీట్ల వెడల్పుతోనే ఉండడంతో ఎదురుగా ఒక వాహనం వస్తే మరొక వాహనం వెళ్లలేని పరిస్థితి ఉండడంతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రత్యామ్నాయ రోడ్డు కూడా లేకపోవడంతో ఇబ్బందులు పడుతూనే ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గత 7, 8 దశాబ్దాలు పైగా ఈ రోడ్డు ఇదే వెడల్పు గా ఉండడంతో అప్పట్లో ఆ ట్రాఫిక్ కు సరిపోయి ఉన్నా, నేడు రోజురోజుకు పెరిగిపోయిన ట్రాఫిక్ తో ప్రస్తుతం అది అత్యంత ఇరుకుగా మారింది. పాలకులు అదే రోడ్డుపైన తారు వేస్తూ మెరుగుపరిచారే కానీ వెడల్పు చేయలేదు, వంకర టింకర్లను సరి చేయలేదు.సంవత్సరంకింద రోడ్డు వెడల్పు చేయాలని నాటి పాలకులు భావించిన ఎన్నికల ముందు హడావుడి అయ్యిందే కానీ, సంపూర్ణంగా చేయలేకపోయారు. సరిపోను నిధులు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో రోడ్డు విస్తరణ సగంలోనే అసంపూర్ణంగానే నిలిచిపోయింది. ప్రజలు మాత్రం అవే ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పటికైనా పాలకులు చొరవ తీసుకొని రోడ్డు వెడల్పు చేయాలని,ప్రజల ఇక్కట్లను దూరం చేయాలని, మండల, పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిగా ఎర్ర నాయక్

నవతెలంగాణ-దామరచర్ల



మిర్యాలగూడలో గురువారం జరిగిన జిల్లా గిరిజన సంఘం మహా సభ లలో జిల్లా కార్యదర్శి గా దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన లవుడియా ఎర్రా నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం అయ్యే విధంగా ప్రభుత్వ అధికారులతో సమశిల పోరాటాలు చేస్తానని చెప్పారు. దామరచర్ల గురుకుల బాలుర పాఠశాల కు పక్కా బిల్డింగ్ కట్టించే విధంగా పోరాటాలు చేస్తామని అన్నారు. మండలంలోని మిగిలిపోయిన పోడు భూములు పట్టాలు , ప్రభుత్వం నుండి వచ్చే గిరిజన ప్రభుత్వ పథకాలు అన్నీ కూడా ప్రతి కుటుంబాలను చెందే విధంగా పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన పోడు భూముల పట్టాదారు పాసు పుస్తకాలకు బ్యాంకుల నుండి వ్యవసాయను రుణ సౌకర్యం కల్పించేందుకు పోరాటాలు చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగేశ్వరావు ,జిల్లా సీనియర్ నాయకులు పాపా నాయక్ ,జిల్లా ఉపాధ్యక్షులు రవి నాయక్, శ్రీను నాయక్, జిల్లా సహకార దర్శి రవి నాయక్, వినోద్ నాయక్, హనుమంతు నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహాస్వామిని దర్శించుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండ సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకుని జన్మదిన వేడుకలు తెలియజేశారు. శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

పుష్పాలంకరణ సేవలో లక్ష్మీ నాథుడు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకులు రఘువరన్ ఆచార్యులు ప్రత్యేక అలంకరణ చేశారు. కార్తీకమాసం కావటంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రతి శుక్రవారం వైభవోపేతంగా భక్తుల సహకారంతో పుష్పాలంకరణ సేవ నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ నిర్వహిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త హరిప్రసాద్ ఆలయ చైర్మన్ గూకంటి రాజాబాబు రెడ్డి, ముడుంబై సారిక, దేవరశెట్టి నరహరి అనసూర్య గవ్వ జానకి రెడ్డి విజయలక్ష్మీ, అంకం బిక్షం పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-మోతె



ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు గురువారం మండల పరిధిలో నరసింహపురం గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేవాలయాలు ప్రజలకు ప్రతిరూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శీలం ఉమా మండల టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు ఆలయ ధర్మకర్త కొండ లక్ష్మయ్య చైర్మన్ పాల్వాయి సోమేశ్వరరావు భక్తులు పాల్గొన్నారు.

వినోద మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు తల్లి దేశోజు వినోద అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. శుక్రవారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మృతురాలి మృతదేహంపై పుష్పగుచ్ఛ ఉంచి ఘన నివాళు లర్పించారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ(ఎం) మండల నాయకులు, బొజ్జ శీను గజ్జల శ్రీనివాసరెడ్డి తోట్ల లింగయ్య తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నుండి సీపీఐలో చేరిక

నవతెలంగాణ - దేవరకొండటౌన్

మండలంలోని పడమటిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌కు చెందిన 10 కుటుంబాలు శుక్రవారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి నాయకత్వంలో చేరారు స్వాగతం పలుకుతూ ఎర్రజెండాలు కట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రాములు, వెంకటయ్య ,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ- కేతపల్లి

రోడ్డు ప్రమరాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన శుక్రవారం మండల కేంద్రంలో 65వజాతీయ రహదారిపై జరిగింది.. ఎస్సై శివతేజ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన సుతారి తాపీ మేస్త్రి మట్టి జోజయ్య (49) తన మోటారు బైక్ పై నకిరేకల్ కు వెళ్తుండగా విజయవాడ నుండి హైదరాబాద్ వెళుతున్న లారీ బైకును వెనక నుండి ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన జోజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నకిరేకల్ ఏరియాస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

బైకు అదుపు తప్పి యువకునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- నాగార్జునసాగర్

బైకు అదుపు తప్పడంతో యువకునికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం సాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం... పెద్దవూర మండలం కోమటికుంట తండాకు చెందిన గణేష్ తమ బంధువులు ఆక్సిడెంట్ గురై సాగర్ ఆస్పత్రిలో ఉండడంతో వారిని చూడటానికి బైక్ పై వెళుతుండగా సాగర్ మొదటి డౌన్ వద్ద బైకు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న రేలింగ్ ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని సాగర్ ఆస్పత్రిలో చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం నల్గొండకు తరలించారు. ఈ ప్రమాదం విషయంలో తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

రైల్వే ప్లాట్ ఫారం వద్ద మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి

నవ తెలంగాణ -మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ఒకటో నెంబర్ ప్లాట్ ఫారం వద్దశుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే జీఆర్‌పి ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మృతునికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు. మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదని తెలిపారు.మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో భద్రపరిచినట్లు తెలిపారు.

కుల గణన సమగ్ర సర్వే పేరుతో పాఠశాలకు ఉపాధ్యాయుడు డుమ్మా

- తెరవనిచెంచువాని తండా ప్రభుత్వ పాఠశాల
- పాఠశాల ప్రధానోపాధ్యాయుల పై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



కులగణన సమగ్ర సర్వే పేరుతో పాఠశాలకు ఉపాధ్యాయుడు డుమ్మా కొడుతున్నాడని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు నల్లబెల్లి జగదీశ్ అన్నారు. శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని చెంచువాని తండ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చెంచువాని తండాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ఉదయం 11:30 అయిన పాఠశాల తాళ్లం తీయకపోవడం చాలా బాధాకరమన్నారు .పాఠశాలకు తాళం తియ్యక పోవడంతో పాఠశాల కు వచ్చిన విద్యార్థులు దిక్కుతోచని పరిస్థితుల్లోచూస్తున్నారన్నారు. ప్రభుత్వం మధ్యాహ్నం వరకు పాఠశాల పాఠశాలలు నడిచిన అనంతరం కులగణన సర్వే చెయ్యమని ఉత్తర్వులు ఇస్తే వాటిని లెక్కచేయకుండా చెంచువాని తండా పాఠశాల ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకుండా ఎర్రచెరువు తండాకు సర్వే కి వెళ్లారన్నారు. అసలే ఒక్క పూట బడులతో విద్యార్థులు వారి చదువుని పూర్తిగా అభ్యసించ లేక పోతున్నారు. ఆ ఒక్క పూట కూడ విద్యార్థులకు చదువు అందించ కుండా విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి అన్నారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలో పూనుకుంటామని హెచ్చరించారు.

పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా పశువైద్య, సంవర్థక అధికారి డి శ్రీనివాస్

నవతెలంగాణ-పెన్‌పహాడ్



పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్య, సంవర్ధక అధికారి డి శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో జిల్లా పశుగణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య, సంవర్ధక శాఖ సహకారంతో పశు గర్భస్థ వ్యాధి చికిత్స శిబిరం, కుత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన మరియు గాలి కుంటూ నివారణ టీకా కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న, అనంతారం పశు వైద్యాదికారి ఎర్రంశెట్టి కిరణ్ కుమార్, గడ్డిపల్లి పశు వైద్యాదికారిణి జయసుధ, పొనుగోడు పశు వైద్యాధికారి శ్రీకాంత్, గోపాలమిత్రలు మహబూబ్ అలీ, నగేష్, వెంకన్న సైదులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -పెద్దవూర

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం అ మండలకేంద్రం లో పార్టీ మండల అధ్యక్షులు పబ్బుయాదగిరి ఆధ్వర్యంలో మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు కిలారీ మురళికృష్ణ, ముదిరాజ్ ల సంఘం మండలం అధ్యక్షులు అటికం యాదగిరి, మార్కెట్ డైరెక్టర్ ఊరె వెంకన్న, మిట్టపల్లి కిరణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి పద్మారెడ్డి, బోయ నరేందర్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, నడ్డి లక్ష్మయ్య, కోటఅంజి పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, యూత్ మండల అధ్యక్షులు అనుముల అంజి,శ్రీనునాయక్, బద్దల వెంకన్న,కెతావత్ నగేష్ నాయక్, అనుముల సాలయ్య, నాగేండ్ల భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల :దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులు, సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ బంటు కిరణ్ ,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న ,దాస్ , వెంకటేశ్వర్లు , కరుణాకర్ రెడ్డి , మధు , లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

దామరచర్ల లోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విద్యార్థినుల తో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్కైలాబ్ నాయక్ , మండల పార్టీ అధ్యకుడు గాజుల శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి వెంకన్న ,నాగు నాయక్ ,సిద్దు నాయక్ , నర్సింహారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర..

నకిరేకల్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం జిల్లా నాయకులు బచుపల్లి గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యడవల్లి రంగశాయి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్విట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం టిపీసీసీ డెలిగేట్ సభ్యులు ముంగి శివమారయ్య నందికొండ మట్టారెడ్డి చిన వీరయ్య మాజీ ఎంపీటీసీ విశ్వనాదుల రాణి రమేష్ యూత్ అధ్యక్షులు నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ పోలే మాజీ యూత్ అధ్యక్షులు పగిళ్ల శివ పోలే రవి అలంపల్లి మైసయ్య శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్ ఆధ్వర్యంలో మండలంలోని తడకమళ్ళ గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బసవయ్య గౌడ్, తలకొప్పుల సైదులు, శంకర్ రెడ్డి, షైక్ జిందా తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఈఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి ప్రసాద్ ,పట్టణ ఉపాధ్యక్షులు షేక్ సికిందర్, వేములపల్లి మండల అధ్యక్షుడు చంటి, పట్టణ యువజన నాయకులు జాస్తి అమర్, ఇమ్రాన్, సతీష్ నాయుడు, చిలక విజయ్,మునవర్, మణి,చిన రాజు,తదితరులు పాల్గొన్నారు..